స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామకృష్ణయ్యుడు జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

సమీక్ష

సంపుటి : 78 సంచిక 4 26-1-2007 శుక్రవారం 16 పేజీలు వెల ప్రతి : రూ. 5/-





స్వంత గూటిలోనే ధిక్కార స్వరం

బొత్సాకెక్కడిదా ధైర్యం?



విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్ ఎంపిక విషయంలో మార్కెటింగ్ మంత్రి బొత్సా సత్యనారాయణ చూపుతున్న మంకుపట్టు, రాష్ట్ర రాజకీయాలలో ఒక విశేష పరిణామంగా పరిగణించవచ్చు. తన తమ్ముడికి ఛాన్స్ ఇచ్చి తీరాలని; లేకుంటే మంత్రి పదవికి రాజీనామా గోకి పారేస్తానని నేరుగా ముఖ్యమంత్రిని బెదరించడం ద్వారా ఊహించని సంచలనం సృష్టించాడు బొత్సా. ఆయన మాటల తీవ్రతకు ముఖ్యమంత్రే ఖంగుతిన్నాడు.

విజయనగరం జిప ఛైర్మన్‌గా బొత్సా సతీమణి శ్రీమతి ఝాన్సీ ఎన్నికయ్యారు. అయితే లోక్‌సభ ఉప ఎన్నికలో ఆమెను అభ్యర్థిగా పెడితే తప్ప నెగ్గుక రావడం కష్టమని భావించిన ముఖ్యమంత్రి వైఎస్, అందుకు బొత్సాను ఒప్పించాడు. ఎమ్మీగా ఆమె గెలిస్తే, ఖాళీ అయ్యే జిప ఛైర్మన్ పదవిని ఆయన తమ్ముడికి ఇస్తామని హామీ కూడా ఇచ్చాడట ముఖ్యమంత్రి. కానీ తమ జిల్లాలోని అన్ని పదవులూ ఒకే కుటుంబ పెత్తనంలోకి వెళ్లడం మరొక మంత్రి శత్రుచర్ల విజయరామరాజుకు ఎంత మాత్రం ఇష్టం లేదు. బొబ్బిలి రాజులు కూడా అదే అభిప్రాయంతో వున్నారు. దాంతో జిప ఛైర్మన్‌గా వేరే ఎవరినైనా పెట్టాలని తలపెట్టాడు ముఖ్యమంత్రి. బొత్సా తన అనుచరుడు కాబట్టి, వోక్స్ వ్యాగన్ కుంభకోణం వంటి సమస్యలు వచ్చినప్పుడు తాను



వాస్తవం.

ఈ నేపథ్యంలో బొత్సా ధిక్కార స్వరాన్ని కాంగ్రెస్ పరిశీలకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఆయన రాజీనామా బెదరింపులో

తొరవ 14 పేజీలో

మీదాసుది మొదటి పేరు...

రాజకీయాలలో అందలం ఎక్కడానికి ప్రజాసేవ, పార్టీ విధేయత, ప్రజలతో సంబంధాలు, మట్టీ మషానం అవసరమే లేదు. అధినాయకుల మనసు గెల్చుకోగలిగితే, అట్టడుగున పడి వున్నవాడూ పైకి ఎగదన్నుక వస్తాడు. ఏళ్ల తరబడి ఒళ్లంతా గుల్ల చేసుకుని ధర్నాలు, కార్యక్రమాలతో తిరిగేవాడు అనామకంగా మిగిలిపోతాడు. రాజకీయం తీరే అంత.



నెల్లూరు జిల్లాకు సంబంధించినంత వరకు శాసనమండలి సభ్యత్వాల కోసం అర్రులు చాస్తున్న కాంగ్రెస్ వాదులందరినీ వెనక్కు నెట్టి, తాను ముందుకు వచ్చాడు మాదాసు గంగాధరం. ఆయన కాంగ్రెస్ ప్రవేశం జరిగి పట్టుమని పది నెలలు కూడా కాలేదు. కానీ ఇంత స్వల్ప కాలంలో తాను లేకుంటే గాంధీ భవన్‌లో చీమ చిటుక్కుమనదు అన్నించి వేశాడు. పిసిసి అధ్యక్షుడు కె.కేశవరావు గారికి ప్రక్కన గంగా

తొరవ 14 పేజీలో

ఉత్తరప్రదేశ్ ఎన్నికల వరకు

శాసనమండలి వెనక్కి?

బోడిగుండుకు మోకాలికి ముడి పెట్టినట్లు, ఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న శాసనసభ ఎన్నికలకు, ఇక్కడ జరగవలసిన శాసనమండలి ఎన్నికలకు ముడి పెడుతున్నది కేంద్ర ఎన్నికల సంఘం.

రాష్ట్రంలో శాసన మండలి స్థానకు అన్ని ఏర్పాట్లనూ జనవరి 2తేది నాటికి పూర్తి చేసి, ఎన్నికల నిర్వహణకు అనుమతి కోసం కేంద్రానికి ప్రతిపాదన పంపారు రాష్ట్ర అధికారులు. అయితే అప్పటి నుంచి ఆ ఫైల్ నిర్వాచన భవన్ దాటి బయటకు రావడం లేదు. ఒకటి రెండు సార్లు, రాష్ట్ర అధికారులు దాని విషయం ప్రస్తావిస్తే, మీకెందుకంత తొందర అన్నారట. ఉత్తరప్రదేశ్ ఎన్నిక రాజ్యాంగ బాధ్యత. ఎంతో కష్టంతో కూడుకున్న ఏర్పాట్లు చేయాలి. వాటితోపే మాకు ఊపిరాడడం లేదు. శాసనమండలి ఏర్పాటు నాలుగు రోజులు ఆలస్యమైతే పడ్డే రాజ్యాంగ ఇబ్బందులేమీ లేవు. అందువల్ల ఓపిక పట్టండి అని సమాధానం వచ్చిందట, ఢిల్లీ నుంచి.

ఉత్తరప్రదేశ్ ఎన్నికలంటే, ఏప్రిలుకు కానీ పూర్తి

తొరవ 14 పేజీలో

రక్షణ కవచం వలె నిలిచి కాపాడాను కాబట్టి, బొత్సా తన మాట జవదాటడు అనే నమ్మకంతో వుండినాడు ముఖ్యమంత్రి. కానీ ఆ ఆశ అడియాస అయిపోయింది. నా తమ్ముడికి ఇస్తే ఇవ్వండి, లేకుంటే నేను మంత్రి పదవికి రాజీనామా చేయడమే కాదు, నా భార్య చేత ఎమ్మీగిరికి కూడా రాజీనామా ఇప్పించి వేస్తాను అని ఖరా ఖండిగా చెప్పేనరికి, బిత్తరపోయాడాయన. ఒకే ఇంట్లో మూడు పదవులు ఇవ్వడం కుదరదని అధిష్ఠానం సూచించింది అని చెప్పినా బొత్సా విన్పించుకోలేదు.

ఈ మూడేళ్లలో ముఖ్యమంత్రి ఆధిపత్యాన్ని ఇంతగా ధిక్కరించిన వారు ఎవరూ లేరు. టిఆర్ఎస్ నాయకుడు కెసిఆర్ చెప్పినట్లు తనను చూడగానే భయంతో లాగూ తడుపు కునే మంత్రులు, ఎమ్మెల్యేలు ఇట్లా కూడా ప్రవర్తించగలరని ఊహించి వుండడు రాజశేఖరరెడ్డి. బొత్సాలో వున్నట్లుండి ఇంత ధైర్యం ఎట్లా వచ్చింది? దేన్ని చూసుకుని ఆయన విరవీగాడు అన్నది ముఖ్యమంత్రికి ఎంత మాత్రం అంతుబట్టడం లేదు. పిజెఆర్, మర్రి శశిధర్‌రెడ్డిల వలె బొత్సా అనమ్మతివాది కాదు. ఆయన రాజకీయ గురువు నేదురుమల్లి జనార్దనరెడ్డి అయినా, గత మూడేళ్లుగా వైఎస్‌కు అత్యంత చేరువలో మెలగుతున్నాడు. ఆయన ఆంతరంగిక కూటమి సభ్యుడిగా చలామణి అవుతున్నాడు. అందువల్లనే అంతర్జాతీయంగా రాష్ట్రం పరువు తీసిన వోక్స్‌వ్యాగన్ కుంభకోణానికి పాత్రధారిగా ముద్ర పడినప్పటికీ, తన మంత్రివర్గంలో కొనసాగించాడు ముఖ్యమంత్రి. అంత సన్నిహితంగా, భయభక్తులతో మెలగినవాడు ఒక్కసారిగా తూ నా బొడ్డు అన్నట్లు ధిక్కార స్వరం విన్పించడంతో ముఖ్యమంత్రి బిత్తరపోయాడు. తేలికగా తీసుకోదగిన పరిణామం కాదిది. దీని ప్రభావం ఒక్క విజయనగరం జిల్లాకు పరిమితం కూడా కాదు.

కరీంనగర్ ఉపఎన్నిక నాటి నుంచి పార్టీ మీద ముఖ్యమంత్రి పట్టు ఎంతో కొంత సడలుతూ వస్తుందన్నది వాస్తవం. మంత్రి వర్గ విస్తరణ అంటూ చేస్తే అది మరింత వదులై పోతుందన్నది

తొరవ 14 పేజీలో

లోపలి పేజీల్లో...

- కృష్ణాపట్నం భూ సేకరణపై రైతులు మండిపడ్తున్నారు!
- మనసుకు శాంతి వుంటేనే శృంగారానికి కాంతి – డాక్టర్ సమరం
- టెన్త్‌క్లాస్ పరీక్ష – పిల్లల పాలిట శిక్ష!
- గోరింటాకుతో జుట్టుకు రక్షణ
- నెల్లూరులో ఇసుక మాఫియా
- వరిని పీడిస్తున్న మెడవిరుపు తెగులు
- మళ్లీ తెరపైకి లైలా
- యోగి 'కాదు' రోగి!

JOHNSON Not just tiles. Lifestyles.
టైల్స్ మెగా షోరూం
S.V.Tile House
25-2-1146, G.G.R.Complex, Opp: DSR Govt. Hospital 2nd gate,
Dargamitta, Nellore - 4. Ph: 0861 - 2347980





మా ఆహ్వానాన్ని మన్నించి మా షోరూం
ప్రారంభోత్సవానికి (21.1.2007) విచ్చేసిన
శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారికి,
శ్రీ ఆనం రామనారాయణరెడ్డి గారికి
శ్రీ కాకాణి గోవర్ధన్‌రెడ్డి గారికి, శ్రీ సన్నపురెడ్డి పెంచలరెడ్డి గారికి
జాన్సన్ కంపెనీ డివ్యూటీ జిఎం జె.నరసింహారావు గారికి



మరియు మా కస్టమర్లు,
మిత్రులు, శ్రేయోభిలాషులకు
మా హృదయ పూర్వక
ధన్యవాదములు.



JOHNSON Not just tiles. Lifestyles. ENDURA
Marbonite Ailano Porselano
సిహెచ్.బయిప్రతాపరెడ్డి
జె.వి.రమణారెడ్డి
94402 78770

70 ఏళ్ల క్రితం ఈ వారం

మద్రాసు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 1937లో జరిగాయి. ఈ ఎన్నికల ప్రచారంలో 'జమీన్‌రైతు' తన విశ్వరూపం ప్రదర్శించింది. జస్టీసు పార్టీ అభ్యర్థులపై విరుచుకొని పడింది. వెంకటగిరి జమీందారును గడ్డిపరక క్రింద ఈసడించింది. నెల్లూరు జిల్లాలో ఆనాడు పల్లె పల్లెనా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఒక ప్రభంజనం సృష్టించడానికి యత్నించింది.

ఒక్క సంచికే 18 పేజీలతో వెలువడింది. యంత్ర పరికరాలు, ప్రాథమిక వసతులు లేని ఆ కాలంలో 18 పేజీలతో పత్రిక వెలువరించడం మాటలు కాదు.

ఈ ఎన్నికల్లో కాంగ్రెసు తరపున బద్దెవూడి వెంకటనారాయణ రెడ్డి (గూడూరు), కమతం షణ్ముగం (ఆది ఆంధ్ర రిజర్వుడు గూడూరు), ఓరుగంటి వెంకటసుబ్బయ్య (నెల్లూరు), బెజవాడ గోపాలరెడ్డి (కావలి), బత్తెన పెరుమాళ్లు నాయుడు (కందుకూరు) పోటీ చేశారు. జస్టీసు పార్టీ తరపున బెజవాడ రామచంద్రారెడ్డి (కావలి), వెంకటగిరి కుమార రాజా (కందుకూరు), రేబాల దశరథ రామరెడ్డి (నెల్లూరు) తదితరులు నిలబడ్డారు.

రామచంద్రారెడ్డి గారి అగచాట్లు

రామచంద్రారెడ్డి గారు ఎట్టి అసత్య ప్రచారం స్వయంగా గాని ప్రచారకుల మూలంగా గాని చేసిన కాంగ్రెసు నామోచ్చరణ ముందర గడ్డ కట్ట లేకున్నాయి. ఎన్ని అవతారాలు ఎత్తినా దిక్కు తోచకుండా వుంది. ఎక్కడికి పోయినా రాజగోపాలరెడ్డి గారికి సన్మానాలు, ఉత్సవాలు, కాంగ్రెసుకు జై అనే మారుమ్రోతలే గాని వీరిని చూచే వారు లేకున్నారు. దశావతారాల కన్నా శతావతారాలు అంటే బాగుంటుందనుకుంటా!

22-1-1937

పేజీలు: 8 వెల: 0-1-0

నెల్లూరు నేతలు జాగ్రత్తపడాలి!

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వివాదం రోజు రోజుకు ముదిరి పోతున్నది. ముఖ్యమంత్రి మొండి పట్టుదలతో నిర్మాణం కానసాగిస్తున్నప్పటికీ, అది కాస వరకు నడుస్తుందా, కట్టుబడి పూర్తి అవుతుందా అన్న సందేహాలు కలుగుతున్నాయి. పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ వల్ల రాయలసీమ కంటే నెల్లూరుకు అధిక ప్రయోజనం కల్గుతుందన్నది కాదనలేని నిజం. రాయలసీమ వాసుల కంటే, నెల్లూరు రైతులకు దీని అవసరం ఎక్కువ. దీనిపై మనకు హక్కు కూడా వుంది. వందేళ్ల క్రితం సర్ ఆర్థర్ కాటన్ హయాంలోనే నెల్లూరు డెల్టా సుభిక్షంగా వుండాలంటే కృష్ణ నీటిని తరలించాలన్న ప్రతిపాదన పరిశీలనలోకి వచ్చింది. ఆ ప్రాతిపదిక మీదనే బ్రిటిష్ హయాంలోనే సోమశిల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ముందుకు తెచ్చారు. నాగార్జున సాగర్ రిజర్వాయర్ ఆయకట్టులో కూడా నెల్లూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాలను కలిపారు. అయితే పాలకుల నిర్లక్ష్యం వల్ల, ఈ ప్రతిపాదనలన్నీ కాగితాలకే పరిమితమయ్యాయి తప్ప ఆచరణకు నోచుకోలేదు. లేకుంటే, కృష్ణ డెల్టా వలెనే నెల్లూరుకు కూడా కృష్ణ నీటిపైన రైపేరియన్ హక్కు లభించి వుండేది.

కృష్ణ వరద నీటితో చేపట్టదలచిన ప్రాజెక్టులన్నిటిలోకి సోమశిలది అగ్రస్థానం. నెట్టెంపాడు, భీమా, హంద్రినీవా, గాలేరు నగరి, ఎస్ఆర్‌బిసి వంటివన్నీ ఆ తర్వాత కాలంలో ఆలోచనలలోకి వచ్చినవి. సోమశిలకు కృష్ణ వరద నీటిని తరలించడం కోసం మాత్రమే ఎన్టీఆర్ హయాంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నిర్మించారు. కానీ దురదృష్టవశాత్తు, పాతికేళ్లుగా అక్కడ నుంచి సోమశిలకు కలిపే కాలువల వ్యవస్థ నిర్మాణం జరగనే లేదు. తాత్కాలిక ప్రాతిపదిక మీద నిప్పుల వాగు ద్వారా కొద్ది పరిమాణంలో మాత్రం నీరు తెచ్చుకోగలుగుతున్నాము. అందువల్లే కృష్ణకు బ్రహ్మాండమైన వరద వచ్చి, వందలాది టిఎంసిల నీరు సముద్రంలో కలిసి పోతున్నా, సోమశిల మాత్రం నిండడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ తప్పనిసరి. రాజశేఖరరెడ్డి జలయజ్ఞం పుణ్యమా అని కడప జిల్లాలో తెలుగుగంగ కాలువలు, రిజర్వాయర్లు చకచకా నిర్మాణమై పోతున్నాయి కాబట్టి, రెగ్యులేటర్ విస్తరణ జరిగితే, కృష్ణకు వరద వచ్చిన వారం రోజుల లోపల సోమశిల నిండి పోతుంది. కృష్ణానదికి జూన్, జులై నెలలో వరద వస్తుంది కాబట్టి, ఆ సమయంలో సోమశిల నింపుకొంటే, మొదటి పంట త్వరగా వేసుకొనే వీలు కల్గుతుంది. మనకు ఈశాన్య రుతుపవనాల ద్వారా అక్టోబర్, నవంబరు నెలలో పెన్నకు ప్రవాహం వస్తుంది కాబట్టి, రెండవ పంటకు కూడా అవకాశం ఏర్పడుతుంది. నెల్లూరు, కోవూరు డెల్టాలతో పాటు; కావలి, రాపూరు, ఆత్మకూరు, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట తదితర ప్రాంతాలలోని మెట్ట పొలాలన్నిటికీ నమ్మకంగా నీటి వసతి లభిస్తుంది.

జిల్లాకు ఇన్ని ప్రయోజనాలున్న పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ విస్తరణ త్వరగా పూర్తి కావాలని రైతాంగం వెయ్యి దేముళ్లకు మొక్కుతున్నది. కానీ దానిపై చెలరేగుతున్న వివాదాలు చూస్తుంటే, ఏ అవాంతరం ముంచుకొని వచ్చి, ఆ పని కాస్తా వెనుకపడి పోతుందో అన్న భయమూ కల్గుతున్నది. ఈ నిర్మాణం పట్ల కోస్తా ఆంధ్ర, తెలంగాణా రాజకీయవాదులు లేవనెత్తుతున్న ప్రశ్నలలో కొన్ని సహేతుకమైనవన్నది కాదనలేని నిజం. వాటిలో చాలా వాటికి ప్రభుత్వం వద్ద సమాధానం లేదు. టీవి9 ఛానల్ నిర్వహించిన బహిరంగ చర్చలో నీళ్ల మంత్రి పొన్నాల లక్ష్మయ్య సమాధానాలు చెప్పలేక వెకిలి నవ్వులతో తప్పించుకో చూడడం అందువల్లనే. ఇతర ప్రాంతాల వారి అభీష్టానికి వ్యతిరేకంగా ఇటువంటి కీలక ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టడం; వారిని రెచ్చగొట్టే తీరులో నిరంకుశంగా నిర్ణయాలు తీసుకోవడం ఎంతమాత్రం మంచిది కాదు. సాధ్యమైనంత వరకు అందరికీ నచ్చ చెప్పగలిగితేనే, ఫలితం సిద్ధిస్తుంది. ఇప్పటికిప్పుడు ముఖ్యమంత్రి రాజకీయంగా బలవంతుడు కాబట్టి, ఆయన మాటకు ఎదురు లేకపోవచ్చు. కానీ ఎల్లకాలం అదే కొన సాగుతుందనుకోవడం భ్రమ. కోర్టు ద్వారానో, అసమ్మతి ఉదృతి ద్వారానో, కేంద్ర నేతల ప్రమేయంతోనో ఈ నిర్మాణానికి అడ్డంకులు కల్పించే అవకాశాలు కన్పిస్తున్నాయి. వాటిని ముందుగానే గుర్తించి, సామరస్యంగా సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నించడం ప్రభుత్వ బాధ్యత. వివాదాలను మొండితనంతో వెనక్కు నెడితే, అవి ముదిరిపోయి, అధిగమించలేని తీరులో పెరిగిపోయే ప్రమాదం వుందని అందరూ గ్రహించాలి. పులివెందుల వంటి కొత్త కొత్త ప్రాంతాలను కృష్ణ నీటి వాడకానికి జత చేయడం వల్ల, వరద జలాల మీద పూర్తి హక్కు వున్న నెల్లూరు జిల్లాకు అన్యాయం జరుగుతుందేమోనన్న సందేహం రైతులను కలచి వేస్తున్నది. జిల్లాకు చెందిన రాజకీయవాదులు అప్రమత్తం కావలసిన విషయం ఇది. ఇప్పుడు అజాగ్రత్త వహిస్తే, శాశ్వతంగా కృష్ణ నీటికి దూరమై పోతామన్నది గుర్తుంచుకోవాలి.

50 ఏళ్ల క్రితం ఈ వారం

చుల్లనైన కాంగ్రెస్ దరఖాస్తుదార్లు

కాంగ్రెస్ అభ్యర్థిత్వాల కోసం ఢిల్లీ కేంద్ర కార్యాలయానికి తీర్థయాత్రగా వస్తున్న దరఖాస్తుదార్లు ఢిల్లీ పత్రికల వారికి చుల్లనై పోయారు. కాంగ్రెస్ కార్యాలయం చుట్టూ మూగి తమ అదృష్టాలకు ఎదురు చూచేవారు, వీధుల లోనే మకాం వేసి హాయిగా విశ్రమిస్తూ టిక్కెట్ల కోసం నిరీక్షించేవారు, చేసంచులు వ్రేలాడేసుకొని కబుర్లు చెప్పుకుంటున్న కాంగ్రెస్ మహిళామణులు... యిలాంటి చిత్రాలు ఢిల్లీలో ప్రకటిత మౌతు వినోదంగా చూడబడుతున్నవి.

కాంగ్రెస్ టిక్కెటంటే శాసనసభ సభ్యత్వం అనే అభిప్రాయమేర్పడడమే దీనికి కారణమేమో!

ఎలక్షన్ ముచ్చట్లు

ఎవరెవరు నిలుస్తారు?

కాంగ్రెస్ అభ్యర్థులుగా, నెల్లూరు స్థానానికి రేబాల లక్ష్మీనరసారెడ్డి గారున్నూ, రిజర్వుడు స్థానానికి బి.అంజనప్ప గారు; మార్కాపురం స్థానానికి చేగిరెడ్డి బాలిరెడ్డి గారున్ను నామినేషన్లు వేయబోతున్నారు. మార్కాపురం స్థానానికి కూడా రిటర్నింగ్ ఆఫీసరు నెల్లూరు కలక్టరు గారే కాబట్టి యిక్కడే నామినేషను వేయవలసి వుంది.

నెల్లూరు రిజర్వుడు స్థానానికి స్వతంత్రులుగా బొడ్డు ఆనందరావు, మాజీ పార్లమెంటు సభ్యుడు నానాదాసు గారలు కూడా నామినేషన్లు వేస్తారట.

కర్నూలు సీటుకు ఉస్మానాలీ ఖాన్

కర్నూలు పార్లమెంటు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా, మహబూబ్‌ఖాన్ గారి ప్రథమ పుత్రుడు. యు.బి.ఎస్. లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టరు 'ఉస్మాన్ ఆలీఖాన్‌ను రాష్ట్ర కాంగ్రెస్ ఎంపిక చేసింది.

– చిత్రగుప్తుడు

25-1-1957

పేజీలు: 12 వెల: 0-2-0

ఆర్టీసి ఛార్జీలు తగ్గించండి!

మన రాష్ట్రంలో వున్నంతగా ఆర్టీసి బస్ ఛార్జీలు దేశంలో ఏ రాష్ట్రం లోనూ లేవు. మిగిలిన రాష్ట్రాల ప్రజలు చాలా తక్కువ బస్ ఛార్జీలతో ప్రయాణిస్తుండగా మన రాష్ట్రంలో ప్రయాణీకులు మాత్రం నిలువు దోపిడీకి గురవుతున్నారు. ఆటోలను ఆర్టీసి ధరలకు తిప్పుతున్నారంటే బస్ ఛార్జీలు ఎంత ఎక్కువో అర్థం చేసుకోవచ్చు. డీజిల్ రేట్లు పెరిగాయని విపరీతంగా పెంచిన ఛార్జీలు, రేట్లు తగ్గినప్పుడు తగ్గించలేదు. బడి పిల్లలకు ఫ్రీ బస్‌పాస్ ఇచ్చినా వీరిని కండక్టర్లు బస్సుల్లో ఎక్కించుకోవడం లేదు. బస్ ఛార్జీలను ప్రభుత్వం ఆదాయ వనరుగా చూడకూడదు.

నెల్లూరు బి.రామయ్య

ఉపాధ్యాయులు మారాలి!

ఏ ప్రభుత్వ, ప్రయివేటు వుద్యోగి అనుభవించనన్ని సెలవులను ఉపాధ్యాయులు అనుభవిస్తున్నారు. అటువంటి వీరు సెలవుల్లో ప్రభుత్వం పెట్టిన శిక్షణను వ్యతిరేకించడం సహేతుకం కాదు. పనిదినాల్లో వీరెంత గొప్పగా చదువు చెబుతున్నారో ఫలితాలు చూస్తే తెలిసిపోతుంది. ఈ పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఉపాధ్యాయులకు శిక్షణ తప్పనిసరి. దీనిని ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తూ ఆందోళనకు దిగడం సరి కాదు. ఉపాధ్యాయులు ఈ విషయమై ఆత్మ విమర్శ చేసుకోవాలి.

బుచ్చిరెడ్డిపాళెం పి.రాణి

కలెక్టర్ బాగా పని చేస్తున్నాడు!

జిల్లా కలెక్టర్ రవిచంద్ర తన విధి నిర్వహణను చక్కగా చేస్తున్నారు. దళిత ప్రజల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. అటువంటి నిబద్ధత కల్గిన వ్యక్తిని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛేర్మన్ ఆర్‌డి విల్సన్ విమర్శించడం సహేతుకంగా లేదు. ఛేర్మన్ అయ్యింది మొదలు విల్సన్ జిల్లాలోని ఎస్సీల సంక్షేమానికి చేసిందేమిటో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకొంటే మంచిది.

కావలి వి.నేతాజి

వేళకురాని సింహపురి

సికిందరాబాద్ నుంచి బయలుదేరే సింహపురి ఎక్స్‌ప్రెస్ ఏనాడు సరైన సమయానికి గూడూరుకు చేరడం లేదు. ప్రతిరాత్రి సింహపురి ఎక్స్‌ప్రెస్ సరైన వేళకే గూడూరు నుంచి బయలుదేరి వెళ్తుంది. ప్రతి ఉదయం 6.48 గంటలకు నెల్లూరుకు చేరాల్సి వుండగా, 8.50 గంటలకు వస్తుంది. సింహపురి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్. ఎందుకింత ఆలస్యమౌతుందో తెలియడం లేదు. దూరం నుంచి వచ్చే జమ్ముతావి ఎక్స్‌ప్రెస్ వంటివి కూడా అరగంట మించి ఆలస్యంగా రావడం లేదు. సింహపురి ఎక్స్‌ప్రెస్ రెండు గంటల ఆలస్యానికి కారణాలను రైల్వే వున్నతాధికారులు కనుగొని పరిష్కరించాలి.

నెల్లూరు జి.వి.ప్రసాద్

సెక్సాలజి వద్దు!

'జమీన్‌రైతు'ను రంగు రంగుల్లో ముద్రిస్తున్నారు. సంతోషం. డ్రాయింగ్ సమరం సెక్సాలజీ బాగోలేదు. జమీన్‌రైతు ఎంతో చరిత్ర కల్గిన పత్రిక. రాజకీయంగా జమీన్‌రైతు వ్యాఖ్యానాలు రాష్ట్ర వ్యాప్తంగా పేరుగాంచాయి. జరిగిన పరిణామాలు, జరగబోయే పరిణామాలు విశ్లేషించడంలో జమీన్‌రైతుకు ప్రత్యేక శైలి వుంది. అటువంటి జమీన్‌రైతులో సెక్సాలజీ అవసరం లేదు. యువతను సెక్సాలజీ పెడత్రోవ పట్టించేటట్లుగా వుంది. పీక్షీ సీరియల్‌కు బదులుగా భారతదేశ చరిత్రను ప్రచురిస్తే ఈ తరానికి ఎంతో మేలు చేసిన వారవుతారు.

కావలి షేక్.అఫ్రోజ్ ఆలీ

26 జనవరి, 2007

నెల్లూరు ముచ్చట్లు

స్వర్ణభారత్ ట్రస్ట్ ఐదవ వార్షికోత్సవం

వెంకటాచలంలో స్వర్ణభారత్ ట్రస్ట్ ఐదవ వార్షికోత్సవ వేడుకలు ఈ నెల 26, 27 తేదీల్లో జరుగనున్నాయి. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాల్లో పాలు పంచుకోను అతిరథ మహారథులు తరలి వస్తున్నారు. ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్, వెంకయ్యనాయుడు, వడ్డే శోభనాదీశ్వరరావు, పి.చెంగల్‌రెడ్డి, యలమంచిలి శివాజి 26తేది జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు.

27తేది జరిగే కార్యక్రమాల్లో గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడి, ఆంధ్రాబ్యాంక్ సిఎండి రామకృష్ణన్, పారిశ్రామికవేత్త జివికె రెడ్డి, జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధనరెడ్డి, కలెక్టర్ రవిచంద్ర పాల్గొంటారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌లో వృద్ధుల ఆశ్రమాన్ని నరేంద్రమోడి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జివికెరెడ్డి ప్రారంభిస్తారు. అందరినీ ఈ కార్యక్రమానికి తరలి రమ్మంటున్నారు స్వర్ణభారత్ ట్రస్టీ దీపావెంకట్.

చంద్రబాబు

తెలుగుదేశం సర్వాధినేత నారా చంద్రబాబు నాయుడు 25తేది నెల్లూరు వచ్చారు. కస్తూరిబా కళాక్షేత్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. మధ్యాహ్నం కావలి వెళ్లి దివంగత నేత గొట్టిపాటి కొండపనాయుడు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వ్యభిచారిని వదలమన్న ఎమ్మెల్యేలు

నెల్లూరు నవాబుపేట ముకుందాపురంలో హైక్లాస్ వ్యభిచారం చేస్తున్న ఝాన్సీని ధైర్యం చేసి టూటౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈమె వద్ద పోలీసులు స్వాధీనం చేసుకొన్న డైరీలో ఇద్దరు ఎమ్మెల్యేలు, పలువురు కాంగ్రెస్, తెలుగుదేశం నాయకుల ఫోన్ నెంబర్లున్నాయి. హైదరాబాద్ నుంచి టివి యాంకర్లను తీసుకొచ్చి బడా నేతల వద్దకు పంపడం ఝాన్సీ వ్యాపారమట. ఈమెను అరెస్ట్ చేసిన వెంటనే ఎమ్మెల్యేల నుంచి టూటౌన్ ఎస్ఐకు ఫోన్లు పోయాయి. అయినా ఆయన గట్టిగా నిలబడి ఝాన్సీని కోర్టులో హాజరు పర్చారు.

చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు జె.కె.రెడ్డి విరాళం

పేద పిల్లలకు ఆపరేషన్లు చేయిస్తున్న చిన్నారి హార్ట్ ఫౌండేషన్‌కు నెల్లూరు మాజీ ఎమ్మెల్యే జె.కె.రెడ్డి 50 వేల రూపాయల విరాళాన్ని అందించారు. ఇకనుంది ప్రతి యేడాది తన పుట్టిన రోజుకు 50వేల రూపాయలు విరాళంగా ఇస్తానని జె.కె.రెడ్డి, ఫౌండేషన్ ఛైర్మన్ కె.వి రత్నంకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జె.కె.రెడ్డి సతీమణి సులోచనమ్మ కూడా పాల్గొన్నారు.

సిపిఎం కొత్త కార్యాలయం

నెల్లూరు బాలాజీనగర్‌లో పాత సిపిఎం ఆఫీసును ఆనుకొని కొత్తగా కట్టిన నాలుగంతస్తుల అత్యాధునిక భవనాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి టి.వి. రాఘవులు 21తేది ప్రారంభించారు. ఇప్పుడున్న ఆఫీసు అవసరాలకు సరిపోవడం లేదని కొత్తగా దీన్ని నిర్మించారు. 40 లక్షల రూపాయల దీనికి ఖర్చయిందని జక్కా వెంకయ్య లెక్కా పక్కా చెప్పారు. భవన నిర్మాణానికి ఉచితంగా శ్రమించిన కూలీలను ఈ సందర్భంగా సత్కరించారు. పార్టీ కార్యకర్తలతో పెద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సిపిఎం జిల్లా అగ్ర నేతలు జక్కా వెంకయ్య, టి.పి.భానురాజు, మోహన్‌రావు పాల్గొన్నారు.

In The Court of the Prl.Senior Civil Judge, Nellore
O.S.No:269/2006

కామిరెడ్డి ధరణి కుమార్ తరఫ ధరణిరెడ్డి... వాది
VS
1.కాకుటూరు సురేంద్రరెడ్డి మరియు ఇతరులు... ప్రతివాదులు

To, 4వ ప్రతివాది మరియు 6వ ప్రతివాది
షేక్ మహరున్నీసా, W/o నూర్‌బాష, కొత్తపాళెం,
T.P. గూడూరు మండలం, నెల్లూరు జిల్లా.
కామిరెడ్డి ఉష, తరఫ రేవతిలక్ష్మి, 305, అల్లూరు రోడ్డు, రాజీపురం, సమర్లకోట జిల్లా, తమిళనాడు స్టేట్.

నోటీసు

వాది మీ మీద పై కోర్టులో Declaration of Title మరియు స్వాధీనమునకు దావా వేసి యున్నారు. పై దావా తే13.2.2007దిన వాయిదా వేసియున్నారు. ఆ రోజు మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని పైకోర్టులో ఉదయం 10.30 గంటలకు హాజరై మీ యిష్ట ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది లేనియెడల కేసు మీ పరోక్షములో విచారించబడును.

కె.రాజగోపాలరెడ్డి, వాదితరఫ అడ్వకేట్, నెల్లూరు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 352/06 :: O.S.No:259/01

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,
నెల్లూరు టౌన్ బ్రాంచి, నెల్లూరు... పిటీషనరు
VS
M/s ఆపా అండ్ కంపెనీ, పార్టనర్ షిప్ ఫరమ్
మరియు ఇతరులు... రెస్పాండెంట్స్

To, 4 Sk.నబీమ్,
22/423, డైకస్‌రోడ్డు, నెల్లూరు... 4వ రెస్పాండెంట్

ఐ.ఏ. నోటీసు

పై నంబరున పిటిషనరు పై కోర్టులో మీపై పైనల్ డిక్రీని పాస్ చేయమని కోరుచూ పిటిషన్ దాఖలు చేసి ఉన్నందున పై కోర్టు వారు పై పిటిషన్‌ను మీకు నోటీసు నిమిత్తం తేది 19.2.2007 వాయిదా వేసి యున్నారు. ఆ రోజు పగలు ఉ10.30 ని॥ పై కోర్టు వారి ముందు మీరు స్వయంగా కాని లేక వకీలు ద్వారా గాని హాజరై మీకుగల ఆక్షేపణలను తెలుపుకొనవలసినది. లేనియెడల పై కోర్టు వారు పై పిటిషన్‌ను మీకు పరోక్షముగా తీర్మానించెదరు.

కొండూరు శేషారెడ్డి, బికాం., బి.ఎల్.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు

అమ్మబడును

నెల్లూరు టౌన్, పొగతోట, రాఘవసిన్ కాంప్లెక్స్ వీధిలోని సరిత క్లినిక్ బిల్డింగ్, 37 అ॥ స్థలంలో షుమారు 3600చ॥అ॥ కట్టుబడిగల 2అంతస్థుల భవనం గ్రౌండ్ ఫ్లోర్ క్లినిక్, 1st ఫ్లోర్ 3 బెడ్‌రూం హౌస్ అమ్మకమునకు కలదు.
(ఓనర్లు మాత్రమే, బ్రోకర్లు అవసరం లేదు)
Contact: 080 - 26781085
09880307304, 98491 19919

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు

న్యూస్‌స్టాండ్స్, షాపులలో 'జమీన్‌రైతు' వారపత్రిక అమ్మకాలు పర్యవేక్షించడానికి నెల్లూరు, గూడూరు, కావలి టౌన్‌లలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. ఇంటర్, ఆపైన చదివి, తెలుగులో స్పష్టంగా మాట్లాడగల్గితే చాలు. పూర్వానుభవం అవసరం లేదు. కొత్త వారికీ అవకాశం వుంది. మంచి జీతభత్యాలుంటాయి. ఆసక్తి కల్గినవారు నేరుగా తమ బయోడేటా, ఫొటోలతో ఆఫీసుకు వచ్చి కలవవచ్చు.
జమీన్‌రైతు వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు. ఫోన్:0861-2327354.

బ్యూటీ ప్లాజా A/c Show Room నెల్లూరులోనే అతిపెద్ద మెగా Gift Show Room చందన బ్రదర్స్ ఎదురుగా స్థాపించబడినది. మా వద్ద లేడీస్‌కి సంబంధించిన గాజులు రోల్డ్‌గోల్డ్ అలంకరణ వస్తువులు, టాయిస్, గృహోపకరణముల సామానులు హోల్‌సేల్ ధరలకే అమ్మబడును.
శుభకార్యములకు రోల్డ్‌గోల్డ్ వస్తువులు బాడుగకు మరియు అమ్మకమునకు కలవు.
గమనిక: 3 జిల్లాలకు శారీ ఎంబ్రాయిడింగ్ (పూసలు, దారాలు (KNS - వరద కంపెనీ) కుందన్స్, తళుకులు (దేవదాసు) Authorised Dealer
బ్యూటీ ప్లాజా A/c, Opp: చందన బ్రదర్స్, నెల్లూరు.
ఫోన్: 2329736, సెల్: 98665 99958

నూతన హాస్పిటల్ ప్రారంభోత్సవ ఆహ్వానం

ఝాన్సీ మెటర్నిటి & ఫెర్టిలిటి హాస్పిటల్

కస్తూరిదేవినగర్, పొగతోట, నెల్లూరు. ఫోన్: 0861 - 2302452, 98665 02452



25.1.2007 గురువారం
ఉదయం. 9.30 నుండి 10.30లోగా



డా. యం.ఝాన్సీలక్ష్మి M.D.
కామ్యలు, గర్భకోశ వ్యాధులు,
ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్
కస్తూరిదేవినగర్,
పొగతోట, నెల్లూరు

Designed by Sri Bharath Builders, TVS.Chalapathi శ్రీయోజితలాస్తులు - చందు, శ్రీను

మా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న అందరికీ ఇదే మాఆహ్వానం!



హాస్పిటల్ ప్రారంభకులు:
శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే, నెల్లూరు



జనరల్ వార్డు ప్రారంభకులు:
శ్రీ మేకపాటి చంద్రశేఖరరెడ్డి
ఎమ్మెల్యే, ఉదయగిరి



సెకండ్ ఫ్లోర్ మరియు
అడ్మిషన్ రూమ్స్ ప్రారంభకులు:
శ్రీ లక్ష్మిరెడ్డి, I.P.S. గారు
జిల్లా ఎస్పీ, నెల్లూరు



లేబర్ రూమ్ ప్రారంభకులు:
శ్రీ కె.వి.రత్నం గారు
డైరెక్టర్, రత్నం గ్రూప్



లేబొరేటరీ ప్రారంభకులు:
శ్రీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి గారు
మాజీ బడ్జీటేసి సభ్యులు, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి



ఫస్ట్ ఫ్లోర్ ప్రారంభకులు:
శ్రీ ఆనం రామనారాయణరెడ్డి
ఎమ్మెల్యే, రాపూరు



కన్సల్టేషన్ రూమ్
మరియు జ్యోతిప్రజ్వలన
శ్రీ యం.రవిచంద్ర I.A.S. గారు
జిల్లా కలెక్టర్, నెల్లూరు

ఆపరేషన్ థియేటర్ ప్రారంభకులు:
డా. జెట్టి శేషారెడ్డి గారు
సూపరింటెండెంట్
రామచంద్రారెడ్డి హాస్పిటల్



గ్రౌండ్ ఫ్లోర్ మరియు
లిఫ్ట్ ప్రారంభకులు
శ్రీ వి.రామకృష్ణ గారు
చీఫ్ మేనేజర్,
ఇండియన్ ఓవరీస్ బ్యాంక్, నెల్లూరు



డా. ఆర్. కుమార్

డా. యం.ఝాన్సీలక్ష్మి M.D.
కామ్యలు, గర్భకోశ వ్యాధులు, ఇన్‌ఫెర్టిలిటీ స్పెషలిస్ట్

ట్రాఫిక్‌కు అడ్డంగా ట్రాఫిక్ ఐల్యాండ్ నిర్మాణం

మద్రాస్ బస్టాండ్ దగ్గరున్న నెహ్రూ బొమ్మ చుట్టూ అధికారులు నిర్మించిన ట్రాఫిక్ ఐల్యాండ్ ఆ ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య సృష్టిస్తున్నది. ఇక్కడ ఇంత పెద్ద ఐల్యాండ్ నిర్మించాలన్న ఆలోచన ఎవరికి వచ్చిందో, ఎందుకు వచ్చిందో తెలియదు కానీ, దాని ఫలితంగా జనం ప్రతిరోజూ నరకం చవిచూస్తున్నారు.

నిర్మించడం అంటే, తలలో మెదడు వున్న వాడు చేసే పనికాదు. హైదరాబాదు, మద్రాస్ వంటి పెద్ద నగరాలలో కూడా ట్రాఫిక్ సౌలభ్యం కోసం వున్న ఐల్యాండ్‌లను తొలగించి, విగ్రహాల చుట్టూ కొద్ది విస్తీర్ణంలో మాత్రం ఒక రింగ్ కడుతుంటే, నెల్లూరు వంటి ఇరుకు రోడ్లలో ఈ ఆలోచన వచ్చిన వారిని ఏమనాలి?



నెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్ద మూసుకు పోయిన ఇరుకు మార్గంలో వాహనాల అగచాట్లు

నగరంలో ట్రాఫిక్‌ను దారికి తేవాలని ఎస్పీ లక్ష్మీరెడ్డి పడుతున్న తాపత్రయానికి ఇదొక అవరోధంగా మారుతున్నది.

ఐదు రోడ్ల కూడలి ఇది. మార్కెట్ వుండడంతో రద్దీ ఎక్కువ. పైగా, ఒక ప్రక్క రోడ్డు పాడవునా తోపుడు బండ్ల వాళ్లు నిలబడి వుంటారు. రెండవ ప్రక్క పెట్రోల్ బంకు వుంది. దానితో రోడ్డు చాలా ఇరుకుగా కన్పిస్తుంది. ఆ కొంచం రోడ్డును కూడా మూసివేసి ఐల్యాండ్ నిర్మించడం వల్ల ట్రాఫిక్ మొత్తం పెట్రోల్ బంకులోకి దూరుతున్నది. అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఇది. పొరపాటున ఏ లారీయో, బస్సో కొంచం వేగంతో పెట్రోల్ పంపును గుద్దుకుంటే భయంకరమైన ప్రమాదం తప్పదు. ఆ ప్రాణనష్టం ఊహకందనిది.

ట్రాఫిక్ ఐల్యాండ్‌ను తొలగించడం తమ పరిధిలో లేకపోవడం; దాని వల్ల గంటకొకసారి అక్కడ ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో, పోలీసులు కొంత దుస్సాహసం చూపి, మొన్న 23తేది ఉదయం పెట్రోల్ బంకు స్థలాన్ని రోడ్లో కలిపేశారు. రోడ్డుకు, స్థలానికి మధ్య కట్టి వుండిన గోడ కూడా పగలగొట్టారు. గతంలో ఒకసారి మునిసిపల్ అధికారులు ఈ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. దానిపై స్థల యజమానులు హైకోర్టులో కేసు వేసి, స్టే తెచ్చుకుని వున్నారు. కోర్టు గొడవ లలో వున్న చోట పోలీసు దౌర్జన్యం నిజంగా దుస్సాహసం క్రిందే లెక్క ఇటు వంటి పొరపాట్లకు ఎన్ని సందర్భాలలో కోర్టు చేత చీవాట్లు తిన్నా పోలీసులో మార్పు రావడం లేదు.

నిజంగా ప్రజోపయోగం కోసం ప్రయివేటు స్థలం సేకరించక తప్పని పరిస్థితి ఏర్పడితే, అందుకు ఎవరూ అభ్యంతర పెట్టరు. కానీ ఆ ప్రదేశంలో అంత పెద్ద ఐల్యాండ్ కట్టాలని ఎవరో తెలివితక్కువ వారు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించుకోవడానికి, ప్రయివేటు ఆస్తిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవాలనుకోవడం మాత్రం క్షంతవ్యం కాదు. మరొక సారి అటువంటి పొరపాటు పని చేయవద్దు.



ఆంజనేయుడ్ని అర్చిస్తే అనుకున్నవన్నీ జరుగుతాయి!

శని, రాహుగ్రహ వికారాలతో పాటు అన్ని రకాల బాధలు తొలగిపోయేందుకు ఆంజనేయ అర్చన ప్రశస్థమైంది. సర్వగ్రహ దేవతార్చనలకు మూలభూతమైన ఆంజనేయ అర్చన చేసినట్లయితే సర్వదోషాల నుంచి విముక్తి కలిగి, కార్యసిద్ధి పొందుతారని 'కాళికారహస్యం'లో చెప్పడం జరిగింది. ముఖ్యంగా శనివారం నాడు ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకంగాని, తమలపాకులతో అర్చనగాని, వడలతో చేసిన మాలను, సింధూరపు అర్చనను చేసినట్లయితే కోరిన కోర్కెలు నెరవేరే వీలు కలుగుతుంది. తమలపాకులతో చేసే అర్చన వల్ల ఆకుల నుంచి స్వామి యొక్క శక్తిని భక్తుడు గ్రహించి తమలో ధైర్యాన్ని, కార్యసిద్ధిని పొందగలరని మహర్షుల వచనం. ఆంజనేయునికి వడమాల సమర్పించి రాహు వికారాలన్నింటిని తొలగించుకోవచ్చు. సింధూరపూజ ఆయా వ్యక్తుల పరస్పర అనురాగానికి చిహ్నంగా చెప్పబడింది. గ్రహాల్లో ప్రధానమైన శనిగ్రహ దోషాలు తొలగడంతో పాటు, అష్టమ శని బాధలు, చతుర్థాష్టమి శని బాధ (నాలుగు), ద్వాదశ, జన్మ, అనుజన్మల (ఏళ్లనాటి శని) బాధలు తొలగిపోతాయని శనేశ్వరుడే ఆంజనేయునికి చెప్పినట్లు హనుమత్ వ్రతకల్పంలో వివరణ వుంది. ఆంజనేయుని నామంతో హోమం పరమంత్ర, యంత్ర, తంత్ర, ఔషధ, పిశాచ, యక్షాది బాధల నుంచి దూరం చేసి పరిపుష్టమైన ఆయురారోగ్యాలను కలిగిస్తుంది. హనుమంతుని అర్చనలు ,చేయడం వల్ల కుటుంబ బాధలు, కోర్టు వ్యవహారాలు, రుణ బాధలు, భార్యాభర్తల ఎడబాటు తదితర సమస్యలు తొలగి సుఖమయ జీవితం గడపవచ్చు. ఆంజనేయునికి ప్రీతికరమైన మంగళవారం, శనివారం ఆకు పూజలు, అప్పాలతో మాలవేసి పూజలు చేస్తారు. ప్రతి మార్గశిర శుద్ధ త్రయోదశికి హనుమత్ వ్రతం చేస్తారు. నగరం

ఇహము - పరము

లోని శ్రీశబరి శ్రీరామక్షేత్రంలో జరిగే ఆంజనేయ అర్చనలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరై తమ బాధలు తొలగించుకొని, అనుకున్న కార్యాలు నెరవేరి సుఖసంతోషాలతో వెళ్లడం చూసినట్లు శబరి శ్రీరామక్షేత్రం ప్రధాన అర్చకులు ఎస్.భావనాచార్యులు చెబుతున్నారు. ఓం నమో రామదూతాయనమః అనే హనుమత్ అష్టాక్షరిత హోమం చేయడం జరుగుతుంది. దీనితోపాటు 1008 లీటర్ల పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెర, వివిధ ఫలాల రసాలతో అభిషేకం చేసి స్వామి వారికి నైవేద్యం సమర్పిస్తారన్నారు. అలాగే 'పూర్ణ ఫలం' అనే పేరుతో క్షేత్రంలో టెంకాయ కొట్టి నలభై రోజులు స్వామి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసినట్లయితే కార్యసిద్ధి జరుగుతుందని భావనాచార్యులు వివరించారు. భక్తులు నగరంలో వెలసిన శబరి శ్రీరామక్షేత్రానికి వెళ్లి ఆంజనేయ అర్చన చేయించుకొంటే బాధలు తొలగుతాయి.



నెల్లూరు పెద్దాస్పత్రి ఎదురుగా జాన్సన్ కంపెనీ ఎస్.వి.టైల్ హౌస్‌ను ప్రారంభిస్తున్న నెల్లూరు ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ప్రక్కన రావూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, టైల్స్ షోరూం అధినేత జి.వి.రమణారెడ్డి, జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధనరెడ్డి.



ఏ దేశమేగినా
ఎంతెత్తు కెదిగినా
జన్మభూమిని
'జమీన్‌రైతు'ను
మరవక పోవడం
నెల్లూరీయుల
సాంప్రదాయం

జిమ్‌కైతు

పాఠకులకు
ప్రత్యేక కానుక

NIPPO Radium Torch

డెబ్భయ్ ఎనిమిదేళ్లుగా 'జమీన్‌రైతు'ను తమ అభిమాన పత్రికగా ఆదరిస్తున్న పాఠకులకు ఈ కొత్త సంవత్సరంలో కొంగ్రొత్త కానుకగా నిప్పో రేడియం టార్చ్‌లైట్ అందిస్తున్నాము. 1-1-2007 నుండి 31-3-2007 మధ్య సంవత్సర చందా చెల్లించిన వారందరికీ ఈ కానుక అందుతుంది!

చందా చెల్లించిన వెంటనే రశీదుతో పాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి. (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.

సంవత్సర చందా రూ.200

జమీన్‌రైతు, వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పొగతోట, నెల్లూరు - 524 001.

సాహసోపేత వార్తా చిత్రిక - జమీన్‌రైతు వారపత్రిక

కృష్ణాపట్నం భూముల వివాదం

నష్టపరిహారం భూములకు కాదు నిర్వాసితుల జీవితాలకు...

ముత్తుకూరుకు సమీపంలోని కృష్ణాపట్నం వద్ద నిర్మించనున్న రెండు మెగా విద్యుత్ కేంద్రాలు జిల్లాకు వరమనాలి. అయితే వీటి నిర్మాణానికి రైతుల నుంచి తీసుకొంటున్న భూములకు ప్రభుత్వం ఇస్తున్న నష్టపరిహారం విషయంలో నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కృష్ణాపట్నంలో 1400 మెగావాట్ల విద్యుత్ థర్మల్ కేంద్రం, నేలటూరు సమీపంలో నాలుగు వేల మెగావాట్ల అల్ట్రా మెగా విద్యుత్ కేంద్రాన్ని నిర్మించనున్నారు. ఈ రెండు ప్రాజెక్టులలో ఒకటి ఎపి జెన్‌కో, మరొకటి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. ప్రభుత్వం పట్టా భూములకు ఎకరాకు 7 లక్షల నష్టపరిహారం చెల్లిస్తుందని అధికారులు చేసిన ప్రకటనకు రైతులు అంగీకరించడం లేదు. కనీసం 15 లక్షల రూపాయలు చెల్లించడంతో పాటు పక్కా ఇంటిని నిర్మించి ఇచ్చి, ఒకరికి జీవనోపాధి కల్పించాలని కోరుతున్నారు.

రెండు పవర్ ప్రాజెక్టులకు కలిపి సుమారు 2500 ఎకరాలు పట్టా భూములు సేకరిస్తున్నారు. వీటితో పాటు ఓడరేవు నిర్మాణం కోసం 11 వందల ఎకరాల భూసేకరణకు అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. నష్టపరిహారం చెల్లించే విషయం ఎలా వున్నా ఈ ప్రాజెక్టుల నిర్మాణం కారణంగా 800 కుటుంబాల్లోని వ్యక్తులు నిర్వాసితులు కానున్నారు. పోర్టుసిటీ నిర్మాణం కారణంగా రామలింగాపురం, పాదర్తిపాళెం, ఆదాలనగర్ గ్రామాలు ఖాళీ అవుతాయి. ఈ గ్రామాల్లో భూమిలేని వారు, చేతివృత్తులపై ఆధారపడి అనేకమంది జీవిస్తున్నారు. భూములు కోల్పోయిన రైతులతో పాటు చేతివృత్తులపై ఆధారపడి జీవించే వారికి కూడా నష్టపరిహారం చెల్లించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం నుంచి నష్టపరిహారం పొందడానికి బాధిత రైతులు గ్రామాల్లో రెండు వర్గాలుగా విడిపోయి స్థానిక రాజకీయ నాయకుల చుట్టూ తిరుగుతున్నారు. పట్టా భూములకు ప్రభుత్వం ప్రకటించిన ధరల కంటే అదనంగా నష్టపరిహారం ఇవ్వాలని ఒక వర్గం రైతులు కోరుతుండగా, మరోవర్గం రైతులు మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం తీసుకోవడానికి సిద్ధంగా వున్నారు.

పట్టా భూములకు ఏ విధంగా ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటిస్తుందో అదేవిధంగా అసైన్డ్ భూములు, సిజెఎఫ్ఎస్, దేవాదాయ శాఖ భూములకు కూడా నష్టపరిహారం ప్రకటించాలని రైతులు కోరుతున్నారు. జీవో 68 ప్రకారం ప్రాజెక్టు నిర్మాణాల వల్ల ఇల్లు కోల్పోతున్న బాధితులకు ఐదు వందల చదరపు అడుగుల ఇల్లు కట్టించి అన్ని వసతులు ఏర్పాటు చేయాలని వుంది. అలాగే భూమిలేని చేతివృత్తుల వారికి దినసరి కూలీ లెక్కించి 650 రోజులకు వేతనం కూడా ఏకమొత్తంగా చెల్లించాలి.

అధికారులు, రాజకీయ నాయకులు చెబుతున్న మాటలకు పొంతన లేకుండా వుండడంతో రైతులు ఎవరి మాట నమ్మాలో, ఎవరిని నమ్మకూడదో తెలియని అయోమయంలో వున్నారు. కందలేరు రిజర్వాయర్ నిర్మాణం కారణంగా నిర్వాసితులైన పలు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం నేటికి అందకపోవడాన్ని ఇక్కడి ప్రజలు గుర్తు చేస్తున్నారు. కందలేరు రిజర్వాయర్ కింద నష్టపోయిన రైతుల మాదిరిగానే తాము నష్టపోవడానికి సిద్ధంగా లేమని వీరు చేయాల్సి వుంటుంది. కృష్ణాపట్నం సమీపంలో నిర్మించే అల్ట్రామెగా విద్యుత్ ప్రాజెక్టు, కృష్ణాపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రాల వల్ల శంబునితోపు, అయ్యలారపు కండ్రిగ, నక్కలమిట్ట గ్రామాలు ఖాళీ అవుతాయి. ఈ గ్రామాల్లో భూమిలేని వారు, చేతివృత్తులపై ఆధారపడి అనేకమంది జీవిస్తున్నారు. భూములకు 18 నుంచి 20 లక్షల రూపాయల వరకు మార్కెట్ ధర పలుకుతుందని, ప్రభుత్వం మాత్రం ఎకరాకు 7లక్షలు చెల్లిస్తామని చెప్పడం సమంజసంగా లేదన్నారు. ఈ ప్రాజెక్టుల కారణంగా ఇళ్లు, భూములు కోల్పోతున్న వారిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని రమణయ్య కోరారు.



బ్రతుకు తెరువు చూపండి

రమణయ్య - రైతు, కృష్ణాపట్నం

కృష్ణాపట్నం సమీపంలో నిర్మించనున్న థర్మల్ విద్యుత్ కేంద్రంకు తమ కుటుంబానికి చెందిన 10 ఎకరాల మాగాణి భూములు పోతున్నాయని వాటికి నష్టపరిహారం చెల్లించి, జీవనోపాధి కల్పించాలని కృష్ణాపట్నం గ్రామ రైతు పిలిపిన రమణయ్య చెప్పారు. తాము కోరిన నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించలేని పక్షంలో భూమికి భూమి ఇవ్వాలి. ప్రస్తుతం తమ



ఎకరాకు 12 లక్షలు కావాలి

కృష్ణాపట్నంలో నిర్మిస్తున్న థర్మల్ విద్యుత్ కేంద్రాల కోసం సేకరిస్తున్న మాగాణి భూములకు ఎకరాకు 12 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి. రెండు పంటలు పండే ఈ ప్రాంత భూములు ప్రస్తుత మార్కెట్ ధర ఎకరా 15 లక్షల నుంచి 30 లక్షలు పలుకుతుంది. 12 లక్షలు పరిహారం డిమాండ్ చేయడం ఏ విధంగానూ తప్పుగారు. అసలు మాగాణి భూములు తీసుకొని పరిశ్రమలు ఏర్పాటు చేయడం ఏమిటో అర్థం కావడం లేదు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం వల్ల పర్యావరణానికి పెద్దగా ముప్పు విషయమై ఎవరూ మాట్లాడడమే లేదు.

- సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా కన్వీనర్



కృష్ణాపట్నం మెగా విద్యుత్ కేంద్రం ప్రతిపాదిత స్థలం ఈ పచ్చటి పొలాలే

పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్మించనున్నారు. ప్రభుత్వం పట్టా భూములకు ఎకరాకు 7 లక్షల నష్టపరిహారం చెల్లిస్తుందని అధికారులు చేసిన ప్రకటనకు రైతులు తెలియజేయడం కోసమని వివరణ ఇవ్వాల్సి వచ్చింది.

ఈ ప్రాజెక్టులకు సంబంధించి కృష్ణాపట్నం, నేలటూరు ప్రాంతాల్లో రెండు గంటల వ్యవధిలోనే ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి ముగించారు. దీంతో ఇక్కడకు వచ్చిన ప్రజల్లో అనేక అనుమానాలు, అపోహలు చోటు చేసుకున్నాయి. పర్యావరణకు సంబంధించి ఇక్కడ ప్రజలకు ఎవరికీ అవగాహన లేకపోవడంతో, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది అందజేసే సమాచారం పైనే ఆధారపడ్డారు తప్ప పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకుల వద్ద ఎటువంటి సమాచారం లేదు. మొత్తం మీద కృష్ణాపట్నంలో మెగా విద్యుత్ కేంద్రాల నిర్మాణాలకు స్థల సేకరణ వివాదాస్పదమయ్యింది. ఏ రీతిన పరిష్కారమవుతుందో?

దేవుడికి దిక్కెవరు?

గూడలి సుబ్బారావుశర్మ
శివాలయం పూజారి, కృష్ణాపట్నం

కృష్ణాపట్నం సమీపంలో నిర్మించనున్న థర్మల్ విద్యుత్ ప్రాజెక్టులకు శివాలయంకు చెందిన 450 ఎకరాల మెట్ట, 54 ఎకరాల మాగాణి భూములు తీసుకుంటున్నారని ఈ గ్రామంలో ప్రసిద్ధి చెందిన మనుమసిద్ధేశ్వరాలయం పూజారి గూడలి సుబ్బారావు శర్మ తెలిపారు. మనుమసిద్ధి రాజుల కాలంలో 1270 సంవత్సరంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు శాసనాలు చెబుతున్నాయన్నారు. ఈ దేవాలయంకు సంబంధించిన భూములు ప్రభుత్వం తీసుకుంటే చెల్లించే నష్టపరిహారం ఎక్కడ వుంచుతారు? ఎవరికి ఇస్తారని ప్రశ్నించారు. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పర్యవేక్షణలో ప్రస్తుతం ఆలయ పూజా కార్యక్రమం, నిత్య నైవేద్యం, దీపారాధన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతుల భూములకు ఏ విధంగా నష్టపరిహారం ఇస్తారో అదేవిధంగా దేవాదాయ భూములకు కూడా నష్టపరిహారం చెల్లించి దేవాలయం అభివృద్ధికి తోడ్పడాలన్నారు.



పరిహారం బాగానే ఇప్పించా!



కృష్ణాపట్నంలో నిర్వాసితులకు ఇచ్చినట్లు ఎకరాకు ఏడు లక్షల రూపాయల పరిహారం ఎక్కడైనా ఇచ్చారా? హైదరాబాద్‌లోని రింగ్‌రోడ్డును ఆనుకొని వుండే భూములకు సైతం ఎకరాకు 8లక్షల రూపాయలే ఇచ్చారు. రాష్ట్రంలోని ఏ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం సేకరించిన భూములకు కృష్ణపట్నం నిర్వాసితులకు ఇచ్చినట్లు పెద్ద మొత్తంలో పరిహారం ఇవ్వలేదు. నర్సాపల్లి నియోజక వర్గం రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఒప్పించాం. ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఖాళీ చేస్తున్న గ్రామస్తులకు ఇళ్లు కట్టించి ఇవ్వడంతో పాటు ఉద్యోగాలు ఇప్పించేందుకు గట్టి కృషి చేస్తున్నాం.

- ఆదాల ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యే, నర్సాపల్లి

4

రావినూతల సువర్ణా కన్నన్

"ఏమైందిరా?" అతన్ని పట్టి కుదుపుతూ అన్నాడు ప్రకాశరావు. "సారీ మామయ్యా!" కళ్లు తుడుచుకుంటూ అన్నాడు శశాంక్. "సారీనా! ఎందుకు?"

"నేను... తప్పు చేశాను!" "ఏం చేశావ్?" కంగారుగా అన్నాడు ప్రకాశరావు. "అదే... సిగరెట్టు కాల్చడం, పేకాడ్డం..." "ఓ! అవన్నీ నిజమేనన్నమాట" ఈసారి ప్రకాశరావు గొంతులో కాఠిన్యం చోటు చేసుకుంది.

"ఓ! మా ఫ్రెండ్స్ అందరూ బలవంతం చేస్తే... బలవంతం చేస్తే ఏదైనా చేసేస్తావా?" రేపు వాళ్లు గడ్డి తినమంటారు. తింటావా..? నిప్పుల్లో దూకమంటారు... దూకుతావా? అరిచినట్టు అన్నాడు ప్రకాశరావు. అతని మాట పూర్తి కాకుండానే... శశాంక్ మాట్లాడలేదు. తల దించుకుని మౌనంగా నిల్చున్నాడు. 'చేసిన నిర్వాకం చాలు ఇంక వెళ్లు!' "వెళ్తాను. నన్ను క్షమించానని చెప్పు!" "చెప్పను! నిన్ను క్షమించే ఔదార్యం నాకు లేదు!" ప్రకాశరావు గొంతు ఒణికింది. శశాంక్ మధురంగా నవ్వాడు. వాడి నవ్వు చూశాక ఎంత కోపమైనా సూర్యరశ్మి సోకిన మంచులా కరిగి పోవాల్సిందే.

"మాటకి ముందు ఆ వెధవ నవ్వొకటి! అయినా నా పెంపకంలో ఏ లోపం వుందిరా... నువ్విలా తయారవ్వావ్?" తల బాదుకున్నాడు ప్రకాశరావు. "నీ పెంపకంలో కాదు మామయ్యా! ఏదైనా

జరిగిన కథ

ప్రకాశరావు కోటీశ్వరుడు. ఆయన కుమార్తె కావేరి. ఆమె పుట్టిన రోజు వేడుకలకు ప్రకాశరావు తమ్ముడు జనార్దన్ కుటుంబ సమేతంగా వస్తాడు. ఈ ఇంట్లోనే వుండే మేనల్లుడు శశాంక్‌పై జనార్దన్, అన్నకు పితూరీలు చెప్తాడు. వీటిపై శశాంక్ మామకు వివరణ యిస్తాడు. జనార్దన్ ఊరెళ్లను సిద్ధపడితే తన ఇంటే వుండమని ప్రకాశరావు సలహా యిస్తాడు. ఇక చదవండి...

లోపం వుంటే నా రక్తంలోనే వుండి వుండాలి. కానీ ఇంక నించీ సిగరెట్లు కాల్చను, పేక జోలికి పోను. నిజం!"

"పోనీ! నీ తప్పు నువ్వు తెలుసుకున్నావుగా... అయినా ఈ విషయం నిద్రలేపి మరీ చెప్పాల్లా?" సున్నితంగా మందలించింది లలిత. "చిన్న మామయ్య, మామయ్యతో నా గురించి చెప్పడం విన్నాను. కావేరి గదిలో పడుకోనివ్వద్దన్న మాట విన్నాను. కానీ నేను అన్నం తినకుండానైనా వుండగలను కానీ, కావేరితో కబుర్లు చెప్తూ నిద్రలోకి జారిపోకుండా వుండలేనత్తయ్యా!" కావేరి నవ్వుతుంటే నాకు ఏనుగెక్కినంత ఆనందంగా వుంటుంది. తను చిన్న బుచ్చుకుంటే చచ్చిపోవాలనిపిస్తుంది. అందుకే ఈ టైమ్‌లో మిమ్మల్ని నిద్రలేపాను. దయచేసి కావేరిని, నన్ను వేరు చెయ్యకండి" అంటూ పరుగులాంటి నడకతో వెళ్లిపోయాడు శశాంక్.

మొహాలు చూసుకున్నాడు ప్రకాశరావు దంపతులు. "వీడికి కావేరంటే ఇంత పిచ్చేమిటి?" గొణిగినట్టు అన్నాడు ప్రకాశరావు. "పిచ్చికాదు. చిన్నప్పట్నించీ ఒకేచోట పెరిగిన మమకారం. ఏది ఏమైనా మీ తమ్ముడు ఊహించినంత చెడ్డవాడు కాదు మన శశి! ఇంక ఈ విషయాన్ని గురించి తర్కించకండి. వినడానికే బాగాలేదు" అంది లలిత.


"అన్నయ్యా! ఇంక మేం వెళ్తాం" అన్నాడు జనార్దన్ మెల్లగా. "అంత తొందరేం వచ్చిందిరా... రాకరాక వచ్చారు. ఇంకో పది రోజులుండండి" అన్నాడు ప్రకాశరావు. "లేదన్నయ్యా... వెళ్లాలి... గొణిగాడు జనార్దన్. తమ ప్రయాణం గురించి విన్న పిల్లల గుండెలు ఆగినట్టయ్యాయి. అవును మరి. వాళ్లకిక్కడ అన్ని విధాలా బావుంది. స్వర్గం లాంటి ఈ ఇంట్లోంచి, నరకంలాంటి తమ ఇంటికెళ్లడానికి వాళ్ల మనసులు అంగీకరించడం లేదు.

"నాన్నా! ఇంకొన్నాళ్లు ఇక్కడే వుందాం నాన్నా" అన్నారు ఆశగా. "అవును జన్నా! వచ్చినట్టే లేదు. కొన్నాళ్లుండండి. పిల్లలంతా చక్కగా కలిసిపోయారు!" అంది లలిత. ఇబ్బందిగా చూశాడు జనార్దన్. "అది కాదొదినా... అక్కడ ఆఫీసు... అంటూ ఆగిపోయాడు. "శలవు మరో పది రోజులు పొడిగించవయ్యా! కొంపలేం మునిగిపోవు!" తేలిగ్గా అనేసింది లలిత.

"అది కాదొదినా... నేను తప్పని సరిగా వెళ్లాలి" లోగొంతుతో అన్నాడు జనార్దన్. "అయితే నువ్వెళ్లు. మేం కొన్నాళ్లు పెదనాన్న దగ్గరే వుంటాం" అన్నాడు మహేష్. "పోనీ అలా చెయ్యి. నువ్వెళ్లు... సుమిత్రా, పిల్లలు కొన్నా ళ్లుండి వస్తారు!" అంది లలిత. నిస్సహాయంగా భార్యకేసి చూశాడు జనార్దన్. ఆమె చెప్పలేనట్టు తలదించుకుంది.

వాళ్లు తనతో ఏదో చెప్పాలనుకుంటున్నా రనీ, చెప్పడానికి మొహమాట పడుతున్నారనీ గ్రహించాడు ప్రకాశరావు. అతని మనసు, వాళ్ల పట్ల జాలితో నిండిపోయింది. వాళ్ల ఆర్థిక పరిస్థితి అంత బాగాలేదని కూడా గ్రహించాడతను.

"ఏవిట్రా జన్నా! నాతో చెప్పడానికి మొహమాటం దేనికీ! డబ్బేమైనా కావాలా?" అన్నాడు మృదువుగా. జనార్దన్ మొహం నల్లబడింది. "జన్నా! ఇంకా మమ్మల్ని పరాయివాళ్ల కిందే చూస్తున్నావా? నీకేం కావాలన్నా దర్జాగా అడిగి తీసుకోవచ్చు. ఇది నీ అన్నగారిల్లయ్యా! అంటే నీ ఇల్లే!" అంది లలిత సున్నితంగా మంద లిస్తూ. "ఎంత కావాలి?" అన్నాడు ప్రకాశరావు చెక్ బుక్ తీస్తూ.



"ఒద్దొద్దు!" కంగారుగా అన్నాడు జనార్దన్. ఇంక సుమిత్రకి నోరు తెరవక తప్పలేదు. సాధారణంగా ఆమె బావగారి ముందు మాట్లాడదు. ఎంతో అవసరం అయితే తప్ప. "అది కాదు బావగారూ! ప్రస్తుతం మా పరిస్థితి గాల్లోని దీపంలా వుంది. పెద్దలిచ్చిన ఆస్తిపాస్తులు కాలం కలిసిరాక కర్పూరంలా హరించుకుపోయాయి. తగినంత చదు వున్నా మంచి వుద్యోగమూ రాలే దు. అలాగే నానా అవస్థలూ పడి ప్రయివేటు కంపెనీల్లో వుద్యో గాలు సంపాదించుకున్నా... అవి మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలిపోయాయి. మొన్నటిదాకా ఓ ఫ్యాక్టరీలో సూపర్‌వైజర్‌గా వున్నారు. నిజం చెప్పాలంటే ఇద్దరు పిల్లలతో సుఖంగానే వున్నాం కానీ... క్షణం ఆగింది సుమిత్ర.

"సుమీ! అవన్నీ చెప్పి అన్నయ్య మనసు బాధ పెట్టడం ఎందుకు? చందా లాల్ గారు తమ షాపులో ఏదో ఓ జాబ్ ఇస్తానన్నారుగా! అన్నాడు జనార్దన్ భార్యను వారిస్తూ... "ఇదిగో! ఇదీ వరస! ఆత్మాభి మానం వుండాల్సిందే! కానీ తండ్రి తర్వాత తండ్రంతటి అన్నగారి దగ్గర మొహమాట పడితే ఎలా చెప్పండి?" కళ్లు తుడుచుకుంటూ అంది సుమిత్ర.

కదిలిపోయాడు ప్రకాశరావు. "అసలేమైందమ్మా! ఇప్పుడు చేస్తున్న వుద్యోగం మానేశాడా?" అన్నాడు ఆదుర్దాగా. "నేనేం మానలేదు. ఫ్యాక్టరీకి ఆదాయం తగ్గిపోయిందంటూ నాతోపాటు చాలా మందినే తీసేశారు!" అన్నాడు జనార్దన్ చిరుకోపంగా.

"పోనీలే వెధవ వుద్యోగం... అయినా నీకేం తక్కువరా... కొండంత అండగా నేనుంటానని బతిమాలి చెప్పాను. అందరం కలిసే బతుకుదాంరా! అని చెవినిల్లు కట్టుకుని పోరాను... విన్నావా? నాతో పాటు కష్టపడాలన్న భయంతో దూరంగా పారిపోయావ్. ఇప్పుడు చూడు. ఎన్ని అవస్థలో! పోన్లే... జరిగిందంతా మన మంచికే అనుకుందాం. ఇంక మీరెక్కడికీ వెళ్లకండి. ఈ లంకంత ఇంట్లో మేమూ బిక్కు బిక్కుమంటూ వుంటున్నాం. ఇంక నుంచీ ఇది మనిల్లు. సరేనా? ఆప్యాయంగా తమ్ముడి తల నిమురుతూ అన్నాడు ప్రకాశరావు.

జనార్దన్ కంట్లో నీళ్లూరాయి. "నిజమే అన్నయ్యా! ఆనాడు నువ్వెంతగా చెప్పినా వేషజాలకి పోయి, సోమరితనానికి దాసుణ్ణయి పారిపోయాను. అనుభవించాను. క్రమేపీ నేను మారాను. నా ప్రవర్తనా మారింది. కానీ, ఆనాడు బాధ్యతలకి భయపడి పారిపోయిన వాణ్ణి ఇప్పుడు అష్టయిశ్వర్యాలతో తులతూగుతున్న నీ దగ్గరికి ఏ మొహం పెట్టుకురాను! అందుకే నువ్వెన్నిసార్లు అడిగినా నీ సాయం తీసుకోలేదు. కానీ ఇప్పుడు తప్పేలా లేదు!" దుఃఖంతో అతని గొంతు గద్గదమైంది. ప్రకాశరావు మనసు నీరయిపోయింది.

"ఒకే తల్లి కడుపున పుట్టిన ఇద్దరిలో ఒకడు నవాబైతే ఒకడు గరీబై పోయాడు. తను పంచభక్ష్య పరమాన్నాలూ తింటూ, పడవల్లాంటి ఎసి కారుల్లో తిరుగుతూ, రాజభవనంలాంటి ఇంట్లో నిశ్చింతగా వుంటే, తన తోడబుట్టినవాడు కూడు, గుడ్డ, నీడా కూడా లేకుండా, భార్యాబిడ్డలతో... దిక్కులేని వాడుగా బతకడం ఎంత అన్యాయం?" అనిపించింది. "చూడు జన్నా! నాకు నువ్వు, నీకు నేను తప్ప మనకంటూ దగ్గర బంధువులెవరూ లేరు. ఇంకనించీ నువ్విక్కడే హాయిగా వుండు. పిల్లల్ని మంచి స్కూల్లో చేర్పిద్దాం!" అన్నాడు అనునయంగా. సుమిత్ర నీళ్లు నిండిన కళ్లతో బావగారి కాళ్లు తాకి నమస్కరించింది.

"ఛ! ఛ! ఏవిటమ్మా ఇది..." అంటూ ఆమె ఆమెని లేవదీశాడు. "హమ్మయ్యా! ఇన్నాళ్టికి మా మరిదికి జ్ఞానోదయం అయింది. ఇంక నాకు తోడు, నా చెల్లెలు కూడా వుంటుంది. ఇంకే దిగులూ లేదు" మనస్ఫూర్తిగా అంది లలిత.

"నిజంగా మీరు దేవతలక్కా!" చేతులు జోడించింది సుమిత్ర. "సరి! సరి! కావాల్సిన డబ్బు తీసుకెళ్లి, ఆ ఊరితో తెగతెంపులు చేసుకురండి. పిల్లలిక్కడే వుంటారు. వాళ్ల స్కూల్ విషయాలన్నీ మన భార్గవ చూసు కుంటాడు!" అన్నాడు ప్రకాశరావు.

"అలాగే అన్నయ్యా! అయినా ఎక్కువ డబ్బేం అవసరం లేదు. ఓ అయిదు వేలుంటే చాలు, ఇంటద్దె కట్టి, చిల్లరప్పులు తీర్చేసి వచ్చే స్తాను" అన్నాడు జనార్దన్. అంతా విన్న పిల్లలు తెగ ఆనంద పడి పోయారు.

వాళ్లు మాట్లాడుతుండగానే భార్గవ వచ్చాడక్కడికి. ఆడవాళ్లు పనిమనిషి పిలవడంతో లోపలికెళ్లి పోయారు. "భార్గవంకులొచ్చాడు!" అంటూ పరుగెత్తుకెళ్లి అతని చేతులు పట్టుకుని ఊపేసింది కావేరి. ఆమెని ఆప్యాయంగా పలకరించి యజమాని దగ్గరికొచ్చాడు భార్గవ. అతన్ని కూర్చోమని... "ఏవిట్రా భార్గవా! ఏదైనా అర్జంట్ మేటరా?" అన్నాడు ప్రకాశరావు. "అవును సర్! మిత్రా ఏజెన్సీ ఎమ్డీ ఫోన్ చేశారు. మీరు పెంద్రాళే ఇంటికొచ్చారుగా... అందుకే విషయం నాకు చెప్పారు" వినయంగా అన్నాడు భార్గవ.

"ఏవిటి?"

"ఆయన అర్జంటుగా యు.ఎస్.ఎ. వెళ్తున్నారట. మనకి ఇవ్వాల్సిన ఐదు కోట్లు, వచ్చాక ఇవ్వొచ్చా అని అడిగారు. రావడానికి ఇరవై రోజులు పడుతుందట! మనకి మరీ అవసరం అయితే ఆ అమౌంట్ అరేంజ్ చేసి వెళ్తానన్నారు."

"నో ప్రాబ్లమ్! ఆయనొచ్చాకే ఇవ్వొచ్చు. అయినా నేనాయనకి ఫోన్ చేస్తాన్లే... అన్నట్టు మా తమ్ముడికి పదివేలిచ్చి పంపించు" అన్నాడు ప్రకాశరావు.

ఎందుకో జనార్దన్ మొహం నల్లబడింది.

(సశేషం)

టీచర్లు లేరు - ఇక రాసేదెలా!

పీదో తరగతి విద్యార్థులకు పీరీక్షలా? శిక్షలా??

జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ఇది నిజంగా పరీక్షాకాలం. మార్చిలో పదవ తరగతి పరీక్షలు జరిపేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఇక కేవలం మూడు నెలల సమయం మాత్రమే వుంది. ఎలాగైనా మంచి మార్కులు సాధించాలని విద్యార్థులు అహోరాత్రులు కష్టపడి చదువుతున్నారు. అయితే విద్యా శాఖ పరంగా చూసినట్లయితే జిల్లాలో పలు హైస్కూళ్లలో సబ్జెక్టు టీచర్ల కొరత విద్యార్థులను ఇబ్బందుల పాలు చేస్తుంది. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలు 312కు పైగా వున్నాయి. ఉన్నత పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రధానమైన సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులు లేక ఆ పోస్టులన్నీ ఖాళీగా వున్నాయి. వీటిని భర్తీ చేయడంలో ప్రభుత్వం తగిన శ్రద్ధ చూపక పోవడంతో వున్న ఉపాధ్యాయులే అన్ని సబ్జెక్టులను తెలిసినంత మేర బోధించాల్సి రావడంతో విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో ప్రధానమైన సబ్జెక్టులకు సంబంధించిన స్కూలు అసిస్టెంట్ల ఖాళీలు ఐదు వందలకు పైగానే వున్నాయి. విద్యార్థులు ఎక్కువ మార్కులు సాధించేందుకు అవకాశం వుండే గణిత సబ్జెక్టుకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా 15 పోస్టులు ఖాళీగా వున్నాయి. మరో ముఖ్యమైన సబ్జెక్టుగా చెప్పుకొనే ఫిజికల్ సైన్స్ విభాగానికి సంబంధించి 90 పోస్టులు ఉపాధ్యాయులు లేక ఖాళీగా వున్నాయి. ఎక్కువ మంది విద్యార్థులు ఇబ్బందిపడే ఆంగ్లభాష ఉపాధ్యాయుల పోస్టులు 147 ఖాళీగా వున్నాయి. బయలాజికల్ సైన్స్‌లో పదహారు పోస్టులు, సోషల్ స్టడీస్‌కు సంబంధించి ఇరవై పోస్టులు, ఖాళీగా వున్నాయి. అలాగే తెలుగు పండిట్ గ్రేడ్ 1 పోస్టులు 28, తెలుగు పండిట్ గ్రేడ్ 2 పోస్టులు 67, గ్రేడ్ 1 హిందీ పండిట్ పోస్టులు 39, గ్రేడ్ 2 హిందీ పండిట్ పోస్టులు 46 చాలాకాలంగా ఖాళీగానే వున్నాయి. వీటితోపాటు పిఇటిల పోస్టులు 18 ఖాళీలు భర్తీ చేయాల్సి వుంది. గత సంవత్సరం సబ్జెక్టు టీచర్లు లేక పరీక్షలు రాసిన విద్యార్థులు, ఈ దఫా అదే పరిస్థితిని ఎదుర్కోవాల్సి వస్తోంది. గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన డిఎస్సీ పరీక్షలు ఈ సంవత్సరం నిర్వహించడంతో అభ్యర్థుల్లో ఆనందం వ్యక్తమయింది. డిఎస్సీ నియామకాల ద్వారానైనా జిల్లాలో ఖాళీగా వున్న స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ అవుతాయని ఎదురు చూసిన ఉపాధ్యాయులకు కోర్టు ఉత్తర్వులు కారణంగా డిఎస్సీ నియామకాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి మొదటికొచ్చింది. ప్రభుత్వం మాత్రం ఖాళీగా వున్న ఉపాధ్యాయుల పోస్టుల్లో విద్యా వాలంటీర్లను నియమించుకోవాలని అధికారులకు ఆదేశాలకు జారీచేసింది. అయితే ప్రధానమైన సబ్జెక్టులకు సంబంధించి ఉపాధ్యాయుల ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించడం వల్ల ఒనగూరే ప్రయోజనం ఏమీ లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనికితోడు పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలో ఇంకా అనేక పాఠశాలల్లో సిలబస్ పూర్తి కాలేదు. నిర్ణీత సమయంలో సిలబస్ పూర్తి చేయాలని, లేకుంటే చర్యలు తప్పవని అధికారులు పదేపదే హెచ్చరికలు జారీ చేయడంతో ఉపాధ్యాయులు తూతూ మంత్రంగా సిలబస్ పూర్తయిందనిపించేలా కార్యక్రమాలు చేపట్టారు. మరోవైపు ఎయిడెడ్ పాఠశాలల్లోనూ వందలాది ఉపాధ్యాయుల ఖాళీలు న్నాయి.

జిల్లాలోని పందరు పైగా ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు లేక ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు కొనసాగుతున్నారు. అసలే ప్రధానమైన సబ్జెక్టు

తొరవ 14వ పేజీలో

ఫలితాలు ఎలా వస్తాయి?

కె.వెంకటేశ్వరరావు
ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు



రాష్ట్ర ప్రభుత్వ అనుచిత నిర్ణయాలు, అసంబద్ధ ఉత్తర్వుల వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లు లేని కారణంగా పదో తరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యా సంవత్సరం అంతా శిక్షణ పొందని వారితో క్లాసులు నడుపుతూ, విద్యా సంవత్సరం చివరలో కొంతమందిని నియమించినా ఫలితాలు పూజ్యం. ప్రమాణాలతో కూడిన పాఠాలు పిల్లలకు అందక ఫలితాలు తగ్గే ప్రమాదం వుంది.

ప్రభుత్వ వైఫల్యం

పి.బాబురెడ్డి
యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వ వైఫల్యాల వల్లే జిల్లాలో అనేక ఉన్నత పాఠశాలల్లో ప్రధానమైన సబ్జెక్టులను బోధించే ఉపాధ్యాయులు లేరు. గత రెండు సంవత్సరాల నుంచి



ఈ సమస్య ఉత్పన్నం అవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీనివల్ల పదో తరగతి విద్యార్థులు ప్రధానమైన సబ్జెక్టులైన ఇంగ్లీషు, గణితం ఉపాధ్యాయులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారు. 2006లో ఎట్టకేలకు డిఎస్సీ నిర్వహించినా నియామకాలు చేపట్టకపోవడంతో ప్రధానమైన సబ్జెక్టులను బోధించేవారు లేకపోవడం వల్ల విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారు.

ప్రత్యేక శిక్షణ ఇస్తాం

వి.ఎస్.భార్గవ్
జిల్లా విద్యాశాఖాధికారి

ఈ సంవత్సరం పదవ తరగతిలో అత్యధిక ఫలితాలు సాధించేందుకు తగిన చర్యలు చేపడుతున్నాం. ముఖ్యంగా అన్ని పాఠశాలల్లో పదో



తరగతిలో ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేకంగా తరగతులను నిర్వహిస్తున్నాం. ప్రధానమైన సబ్జెక్టులను చెప్పే ఉపాధ్యాయుల ఖాళీల్లో విద్యావాలంటీర్లను నియమించాం. కొన్ని ప్రాంతాల్లో డిప్యుటేషన్‌పై ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వుండేలా చర్యలు తీసుకుంటాం.

పల్లెబాటలో "ముళ్లు"

దేశానికి వెన్నెముక రైతు. ఆ రైతులు నివసించే గ్రామాల్లో మాత్రం ఎటువంటి వసతులుండవు. పాలకులు, అధికారులు గ్రామ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు అన్ని వసతులు కల్పిస్తామని, ఇందుకు కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటనలు చేస్తుంటారు. ఈ ప్రకటనల కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయి.

జిల్లాలో కనీస రోడ్డు వసతిలేని గ్రామాలు లెక్కకు మించి వున్నాయి. మంత్రులు, ముఖ్యమంత్రులు, పర్యటన సందర్భాల్లో తాత్కాలికంగా గ్రామాల్లో అధికారులు రోడ్లు వేయిస్తున్నారు తప్ప మిగతా రోజుల్లో ఈ రోడ్ల గూర్చి అసలు పట్టించుకోవడం లేదు. కొన్ని రోడ్లు గురించి రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ శాఖాధికారులు మాకు సంబంధం లేదంటూ ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ బాధ్యతల నుంచి తప్పించుకొంటున్నారు. రోడ్లు సక్రమంగా లేకపోవడంతో ఏదైనా అవసరం పడిగాని, అనారోగ్యం పాలైనప్పుడు గాని వైద్యం కోసం వెళ్లాలన్నా వీలుకాని పరిస్థితి ఏర్పడుతుంది. అంతే కాకుండా గ్రామాలకు వచ్చే ఆర్టీసి బస్సులు కూడా రోడ్లు బాగాలేవన్న కారణంతో రావడం లేదు. దీంతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 2005 సంవత్సరంలో వచ్చిన తుఫాను కారణంగా జిల్లాలో గ్రామీణ ప్రాంతాల రోడ్లు కొన్ని పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. వీటిని గుర్తించి నిర్మాణం కోసం ఇంతవరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు కూడా పంపిన పాపాన పోలేదు.

ఎమ్మెల్యేలు, మంత్రులు సూచించిన రోడ్లకే ఇంజినీరింగ్ శాఖాధికారులు ప్రతిపాదనలు తయారు చేసి, నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నారు. వాస్తవంగా పాడైపోయి, వాహనాల రాకపోకలకు వీలుకాని రోడ్లు గురించి పట్టించుకోవడం లేదు. ఈనెల 16తేది రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిల్లకూరు మండలం చింతవరం పర్యటనకు వచ్చే ముందు యుద్ధ ప్రాతిపదికన వరగలి - గూడూరు రోడ్డును కాంట్రాక్టర్ ద్వారా రోడ్ల భవనాల శాఖాధికారులు మెటల్‌తో వేయించారు. ఇది కేవలం ఉదాహరణ మాత్రమే. ఎన్‌డిఏ ప్రభుత్వ హయాంలో స్వర్ణజయంతి గ్రామ సడక్ యోజన (ఎస్‌జిఎస్‌వై) పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు లింకురోడ్లు నిర్మించారు. ప్రభుత్వాలు మారడంతో మిగిలిపోయిన లింకురోడ్లు గురించి పట్టించుకున్న పాపాన పోలేదు.

ముత్తుకూరు మండలంలో అనేక గ్రామాలకు సక్రమంగా రోడ్డు వసతిలేక

తొరవ 14వ పేజీలో



ముత్తుకూరు మండలంలోని కృష్ణాపట్నం రోడ్డు దుస్థితి

5కోట్లతో ప్రతిపాదనలు

సూర్యప్రకాశరావు
పంచాయతీరాజ్ ఎస్.ఇ.

జిల్లాలో గ్రామీణ ప్రాంత రోడ్ల నిర్మాణం కోసం 5కోట్ల రూపాయల నిధులు అవసరమవుతాయని, ఇందుకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు



పంపినట్లు పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజినీర్ సూర్యప్రకాశరావు చెప్పారు.

కలువాయి మండలంలో పెద్ద చెర్లోపాళెం, కోట మండలంలో దరువు మిట్ట, నెల్లూరు రూరల్ మండలంలోని కొత్తవెల్లంటి, వెంకటాచలం మండలంలో కాకుటూరు, నిడిగుంటపాళెం,

తొరవ 14వ పేజీలో



కృష్ణపట్నం నుంచి శంబునితోపుకు వెళ్లే రోడ్డు దుస్థితి



షిఫాన్ సొగసుల షోకు

నేటి మహిళలు అందాలు మెరుగు పరచుకొనేందుకు అవసరమైన అన్నీ వస్తువులు నెల్లూరు సండే మార్కెట్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షిఫాన్‌లో దొరుకుతున్నాయి. నెయిల్ కట్టర్ నుంచి పూసలదండల వరకు రక రకాల డ్రస్‌ల నుంచి చీరల వరకు దేశ విదేశీ మోడల్స్ అన్నీ షిఫాన్‌లో అందు బాటులో వున్నాయి. యువతుల మన స్సుకు నచ్చే చుడీదార్‌లు, స్కర్ట్ వివిధ రంగుల్లో కొత్త కొత్త డిజైన్లలో దొరుకు తున్నాయి. స్కర్ట్‌లో లాంగ్, షార్ట్ స్కర్ట్‌కు మంచి డిమాండ్ వుంది. బుల్లి పాపాయిల నుంచి యువతుల వరకు అందరూ ధరించేందుకు అనువుగా స్కర్ట్ వివిధ మోడళ్లలో లభిస్తు న్నాయి. సిల్క్ క్లాత్‌తో తయారు చేసిన స్కర్ట్‌తో పాటు, జైపూర్ కాటన్ స్కర్ట్ యువతను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. బ్యాం కాక్ నుంచి దిగుమతి చేసుకుం టున్న ఈ స్కర్ట్ నాలుగు వందల నుంచి ఆరు వందల రూపాయల వరకు ధర పలుకుతున్నాయి. షిఫాన్‌లో విశేషంగా ఆకట్టుకుంటున్నది 'టాప్స్'. చూసేందుకు చేతిరుమాలును పోలి వుండే ఈ టాప్స్ ఐదు సంవత్సరాల వయసు నుంచి ఇరవై ఐదు సంవ త్సరాల వయసు గల వారి వరకు ధరిం చేందుకు అనువుగా వుంటాయి. సాగే డిమాండ్ వుంది. పార్టీలు, ఫంక్షన్‌ల సమయంలో వీటిని ధరించేందుకు యువతులు ఉత్సాహం చూపుతున్నారు. చీరల విషయానికి వస్తే కాటన్ చీరల వద్ద నుంచి కలకత్తా వర్క్ శారీస్ వరకు షిఫాన్‌లో అందుబాటులో వున్నాయి. ఐదు వందల నుంచి మూడు వేల రూపా యల ధరల్లో ఈ చీరలు దొరు కుతున్నాయి. మహి ళలకు అత్యవసరమైన లోదుస్తులు వివిధ రకాల్లో దొరుకుతున్నాయి. పిల్లలకు పాలిచ్చే తల్లులకు సౌకర్యంగా వుండేందుకు ప్రత్యేకంగా ఫీడింగ్ బ్రాలు వున్నాయి. క్రీడాకారిణులకు ప్రత్యేకంగా స్పోర్ట్స్ బ్రాలు, ప్యాడింగ్ బ్రాలు షిఫాన్‌లో మక్కువ చూపేది అందానికే. పెదవులకు లిప్‌స్టిక్‌లు వేసుకోవడం, కళ్లకు షేడ్‌లు, ఐలైనర్‌లు వినియోగించడం నేడు దిన చర్యగా మారింది. గతంలో లిప్‌స్టిక్‌లు ఒకటి, రెండు రంగుల్లో మాత్రమే మార్కె ట్‌లో అందుబాటులో వుండేవి. నేడు ఫ్రూట్ లిప్‌స్టిక్‌ల పేరుతో పైనాపిల్, యాపిల్, స్ట్రాబెర్రీ, గ్రీన్‌యాపిల్, చెర్రీస్, మ్యాంగో ఫ్లేవర్‌లతో లిప్‌స్టిక్‌లు మార్కె ట్‌లో వున్నాయి. నెయిల్ పాలిష్‌లు అనేక రకాల రంగుల్లో దొరుకుతు న్నాయి. మహిళల కోసం ప్రత్యే కంగా పెర్‌ఫ్యూమ్స్ వున్నా యి. వివిధ రకాల పూసల దండలు రెండు వందల నుంచి ఐదు వం దల రూపా యల వరకు షిఫాన్‌లో లభ్యమవుతు న్నాయి. రకరకాల గాజులు వున్నాయి. బ్యాంకాక్ నుంచి మహిళల కోసం ప్రత్యే కంగా దిగుమతి చేసుకొన్న చెప్పులు 250 రూపాయల నుంచి వున్నాయి. హ్యాండ్‌బ్యాగ్స్, దువ్వెనలు, క్లిప్‌లు, హేర్ బ్యాండ్స్ ఒకటేమిటి మహి ళలకు కావా ల్సిన అన్ని వస్తువులు, దుస్తులు ఒకేచోట దొరికేలా షిఫాన్‌ను ఏర్పాటు చేశామని నిర్వాహకులు సంధ్య, బాబు తెలిపారు. విదేశీ వస్తువుల మీద మక్కువ వుండే మహిళలు ఒకసారి షిఫాన్‌ను సంద ర్శించవచ్చు.

బాల ప్రతిభ

యోగాసనాలే "జీవితాశ"

యోగా... దీనికి ఎంతో ప్రాము ఖ్యత వుంది. నేటి యాంత్రిక జీవితంలో ఆరోగ్యం గురించి ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకుంటున్నారు. శరీరంలోని వ్యాధు లను, బాధలను నయం చేసే శక్తి యోగాకి వుందని పెద్దలు చెబుతుం టారు. చిన్న పిల్లల నుంచి పెద్ద వయసు గల వారి వరకు ప్రతి ఒక్కరూ యోగాస నాలను అభ్యసించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. కష్టతరమైన యోగాస నాలను నేర్చుకొనేందుకు వయసుతో పనిలేదంటూ నిరూపిస్తుంది వాకాటి జీవిత. నెల్లూరులో శ్రీచైతన్య కళాశా లలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదు వుతున్న జీవిత ఎనిమిదవ తరగతి చదివే నాటి నుంచే యోగాసనాలపై ఆసక్తి కలిగి అప్పటి నుంచే యోగాను సాధన చేసి మేటి యోగా సాధకురా లిగా రాణిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పేరు, ప్రఖ్యాతులు గడిస్తూ వుంది. క్లిష్టతరమైన ఆసనాలతో పాటు వందకు పైగా భంగి మలను అలవోకగా ప్రదర్శిస్తూ అబ్బుర పరుస్తున్నది. వ్యాఘ్రాసనం, వృశ్చికా సనం, పూర్ణ నటరాజాసనం, ద్విపాద శిరసాసనం, త్రిపురహరాసనం, ఉర్ధకు క్కుటాసనం, పద్మమయూరాసనం, ఉత్తితి తిత్తి ఆసనం, పూర్ణశలభాసనం, శీర్షపా దాసనం, ఓంకారాసనం, ధనురాసనం, వీరభద్రాసనం, ఏకపాద చక్రాసనం, సేతుబంధాసనం లాంటి కష్టతరమైన



ఆసనాలను నిమిషాల వ్యవధిలో ప్రద ర్శించడం జీవిత ప్రతిభా పాఠవాలకు నిదర్శనం. పాఠశాలలో భగవద్గీత నేర్చు కొనేందుకు వెళుతూ అక్కడివారు నిర్వ హించిన యోగాసనాలను చూసి ఆసక్తి కలిగి పట్టుదలతో యోగాసనాలను

తొరవ 14వ పేజీలో

జుట్టుకు గోరింటతో రక్షణ

స్త్రీల సౌందర్యానికి కురులు ఎంతగానో దోహదపడతాయి. కొప్పు న్నమ్మ ఎన్నయినా మాట్లాడుతుందని



శ్రీమతి ఎస్.దుర్గాదేవి
బ్యూటీషియన్
మయూరి బ్యూటీపార్లర్
సలందా అపార్ట్‌మెంట్, బోస్‌మిట్ట,
నెల్లూరు.
ఫోన్: 9347334224.

ఎప్పుడో చెప్పారుగా? మనిషి రంగు, స్వభావం, కనుముక్కు తీరును అందానికి సూచికగా ఎలా పరిగణిస్తామో తలకట్టు, జుట్టుతీరు కూడా ఆ కోవలోకే వస్తుంది. నల్లని వంకీల జుట్టు, నల్లని సాదా జుట్టు వంటి వర్ణనలే కాకుండా సెల యేరు, కారుమబ్బుల వంటి ముంగు రులు, పట్టులాంటి కురులు, అరాళికుం తల, తుమ్మెదల గుంపు వంటి పోలిక లతో ఆడవారి జుట్టును కవులు పలు ప్రబంధాలలో వర్ణించారు. దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు. కురులకు ఎంత ప్రాధాన్యత వుందో? చర్మంలాగా జుట్టు కూడా వయసుతో పాటు, వాతావరణ పరిస్థితులను బట్టి దెబ్బతింటుంది. అన్నింటికంటే ప్రధానమైన సమస్య జుట్టురాలడం, చిట్లిపోవడం, తెగిపో వడం, పెరగకుండా ఆగిపోవడం, చుండ్రు, పేనుకొరుకుడు తదితర సమ స్యలు మహిళలకు చీకాకు పడుతుం టాయి. ఇటువంటి సమస్యలన్నింటికి ఏకైక పరిష్కారం. 'హెన్నా' వాడకం. నల్లగా వున్న జుట్టు రాగి రంగులోకి మారడం, చిక్కుబడిపోవడం, రానురాను తలకట్టు పలుచబడడం, బాలనెరుపు అన్నీ కూడా వాతావరణ పరిస్థితులు, ఆహార అలవాట్ల కారణంగా వస్తుం టాయి. జుట్టురాలకుండా హెన్నా ఆవు తుంది. హెన్నాలో టీడికాషన్, పెరుగు, కోడిగుడ్డు, నిమ్మరసం, ఇన్‌స్టెంట్ కాఫీ, ఆమ్లా, మెంతిపొడి కలిపి ఆ మిశ్రమాన్ని తలకు పట్టించాలి. జుట్టును పాయలు పాయలుగా తీసి హెన్నాను పట్టించాలి. హెన్నా పెట్టుకున్న గంట తర్వాత తల స్నానం చేయాలి. రెండువారాలకొక సారైనా హెన్నాను తలకు పెట్టుకున్నట్ల యితే జుట్టురాలడం, చుండ్రు రాకుండా చూసుకోవచ్చు.

జలతారు వీణ - వాలుజడల జాణ



నెల్లూరు చెరువులో

బోటు షి'కారు' ఎక్కినట్టే!

నెల్లూరు చెరువు దగ్గర పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన బోటు షికారు ప్రజల్ని నిరాశకు గురిచేస్తుంది. నగర ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాలన్న సంకల్పంతో దీన్ని ప్రారంభించారు. బోటు షికారు ఏర్పాటు చేయడం శుభ పరిణామం అయినప్పటికీ ఇక్కడ బోటు ఎక్కేందుకు పెట్టిన ధరలు సామాన్యులకు అందుబాటులో లేవు. దీంతో సాయంత్రం బోటు షికారు కోసం వచ్చే వారి సంఖ్య బాగా తగ్గిపోయింది.

ఛార్జీలపై మాకు అధికారం లేదు!



కె.వి.సుబ్బారెడ్డి
అసిస్టెంట్ మేనేజర్
పర్యాటకశాఖ, నెల్లూరు

నెల్లూరు చెరువు వద్ద ఏర్పాటు చేసి వున్న బోటు షికారు కోసం వసూలు చేస్తున్న ఛార్జీలను నియంత్రించే అధికారం తనకు లేదని పర్యాటక అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ మేనేజర్ కె.వి.సుబ్బారెడ్డి చెప్పారు.

బోట్లు నిర్వహణకు ఉపయోగించే డీజిల్, ఇంజిన్ ఆయిల్ ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. పెరిగిన ఆయిల్ ధరలకు తగ్గట్టుగానే బోటు షికారుకు ఛార్జీలు వసూలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో నిర్ణయించిన ఛార్జీలనే నేటికీ వసూలు చేస్తున్నట్లు చెప్పారాయన.

డీలక్స్ బోటును పుట్టిన రోజు వేడుకలకు, ఫంక్షన్‌లకు అద్దెకు ఇస్తామన్నారు. దీనికి గాను గంటకు వెయ్యి రూపాయలు ఛార్జీ చెల్లించాలన్నారు. ఆదివారం, సెలవు దినాలలో తప్ప మిగిలిన రోజులలో జనం బోటు షికారుకు పెద్దగా రావడం లేదన్నారు.

పుట్టిన రోజు వేడుకలు, ఇతర శుభకార్యాలు జరుపుకునేందుకు ఎవరైనా ముందుకు వస్తే చెరువు దగ్గరి ప్రాంగణం కూడా అద్దెకు ఇవ్వనున్నట్లు చెప్పారు. రోజుకు 4వేల రూపాయలు, అదనంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి వుంటుందన్నారు. నగర ప్రజల విన్నపం మేరకు ఛార్జీల విషయాన్ని వున్నతాధికార్లకు తెలియజేస్తానన్నారు.

హైదరాబాద్ సిటీలో మాదిరి 15 నిమిషాల బోటు షికారుకు పెద్దలకు 30, పిల్లలకు 20 రూపాయలు వసూలు చేస్తున్నారు. ఇంత భరించలేక సామాన్యులు దిల్లూస్ పార్కు లేదా సినిమాలకు వెళ్తున్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో మూడు రకాల బోట్లను నడుపుతున్నారు. వీటిలో డీలక్స్ బోటు, స్పీడు బోటు, సైక్లింగ్ బోటులున్నాయి. డీలక్స్ బోటులో 25 మంది మాత్రమే




ఎక్కాలి. దీనికిగాను పెద్దలకు 30, పిల్లలకు 20 రూపాయలు ఛార్జీగా వసూలు చేస్తారు. స్పీడు బోటులో నలుగురు మాత్రమే ఎక్కాలి. 130 రూపాయలు తీసుకొని చెరువులో ఒక తిప్పు తిప్పి సరిపెడతారు. సైక్లింగ్ బోటు కూడా నలుగురికి మాత్రమే పరిమితం. ఒక్కొక్కరు 40 రూపాయల ఛార్జీ చెల్లించాలి.



బోటు షికారు కోసం ఎంతో ఆశతో ఇక్కడకు వస్తున్న వారికి వసూలు చేస్తున్న ఛార్జీల ధరలు వింటే దిరుగుతున్నారు. లక్షలాది రూపాయలు వ్యయం చేసి బోటు పోయింది.

పేరు మాత్రమే కనపడుతున్న రెస్టారెంట్‌లో ఎటువంటి ఆహార పదార్థాలు వుండవు. పేద, మధ్య తరగతికి చెందినవారు బోటు షికారు వైపు చూడడం లేదు. ఖాళీ సమయంలో నగర ప్రజలు, పిల్లలకు ఆహ్లాదం, ఉల్లాసం ఇచ్చే ప్రదేశాలు లేకపోవడంతో ఇళ్లలోనే వుండిపోవాల్సి వస్తోంది. పర్యాటక శాఖ అధికారులు బోటు షికారు ఛార్జీలు తగ్గించి, అందరికీ అందుబాటులో వుండేవిధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



మనిషి జానెడు నిరీక్షణ బారెడు



నెల్లూరు కలెక్టరేట్‌లో ప్రతిరోజు ఎవరో ఒకరు ఏదో ఒక సమస్యపై కలెక్టర్ కలిసి వినతి పత్రాలు సమర్పిస్తుంటారు. బాధితులు సమర్పించిన వినతి పత్రాలలో కొన్ని సంబంధిత శాఖాధికారులకు చేరుతుండగా మరి కొన్ని ఎక్కడకు చేరుతున్నాయో అర్థం కావడం లేదు. ఈ కోవకు చెందుతుంది ఫొటోలోని ఈ మరగుజ్జు వ్యక్తి ఇచ్చిన అర్జీ! ఇతను గత మూడు నెలల నుంచి కలెక్టరేట్ చుట్టూ తిరుగుతున్నాడు. దక్కిలి మండలం, కమ్మవారి పాళెం దళితవాడకు చెందిన వెంకట సుబ్బయ్య జీవనోపాధి కోసం రుణం మంజూరు చేయాలని కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చాడు. వినతి పత్రాన్ని పరిశీలించిన కలెక్టర్ స్పందించి బ్యాంకుతో నిమిత్తం లేకుండా డైరెక్ట్‌గా 20వేల రూపాయలు మంజూరు చేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఇడికి వినతి పత్రాన్ని పంపారు.

ఇడి మాత్రం నెలరోజుల్లోగా రుణం మంజూరు చేస్తానని వెంకట సుబ్బయ్యకు హామీ కూడా ఇచ్చాడు. అయితే కార్యాలయ సిబ్బంది మాత్రం తమ చుట్టూ తిప్పుకుంటూ అదిగో, ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని వెంకటసుబ్బయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.

దక్కిలి నుంచి ఒకసారి నెల్లూరుకు రావాలంటే ఇతనికి మరొకరు సహాయకారిగా రావాల్సి వుంటుంది. ఇందుకు బస్ ఛార్జీలకు వంద రూపాయలు ఖర్చవుతుంది. ఇతను నడవలేని స్థితిలో వుండి కూడా ఇతరుల సహాయంతో కలెక్టరేట్, ఎస్సీ కార్పొరేషన్‌ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఎవరూ కనికరించడం లేదు. వెంకటసుబ్బయ్య వంటి అశక్తులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిత్యం కనిపిస్తూనే వుంటారు. కాని ప్రభుత్వ అధికారులవి పాషాణ హృదయాలు కదా?

పాత పుస్తకాల "సంతానం"

ఎక్కాల పుస్తకం నుంచి... ఎన్‌సైక్లోపీడియా వరకు, ఇంగ్లీషు పుస్తకం నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు, పురాణాలు, తదితర ఏ రంగానికి చెందినవైనా ఇట్లే



దొరికే పుస్తక భాండాగారం నెల్లూరు 'సంతానం అండ్‌కో'. గత అరవై ఒక్క సంవత్సరాలుగా పాత పుస్తకాలకు కేరాఫ్ అడ్రస్ సంతానం బుక్‌షాప్. అక్కడ దొరికేవన్నీ పాత పుస్తకాలే అయినా దొరకని పుస్తకం అంటూ ఏదీ వుండదు. బతుకుతెరువుకు, కుటుంబాన్ని పోషించుకొనేందుకు 1946లో ఇందుకూరుపేట మండలం నర్సాపురం గ్రామానికి చెందిన కిడాంబి చెళ్లస్వామి అయ్యంగార్ ట్రంకురోడ్డులో పుస్తకాల అంగడిని పెట్టుకొన్నారు. పాత పుస్తకాలు, పాతపేపర్లు సేకరించి వాటిని అమ్ముతూ వచ్చిన ఆదాయంతోనే కుటుంబాన్ని పోషించుకుంటూ వచ్చారు. ఆయన తదనంతరం పది మంది కుమారులు నేటికీ పాత పుస్తకాలు అమ్మడాన్నే వృత్తిగా స్వీకరించి నగరంలో వివిధ ప్రాంతాల్లో బ్రాంచిలను ఏర్పాటు చేసుకొని పుస్తకాలు విక్రయిస్తున్నారు. తమికంలో శ్రీకృష్ణుడిని సంతానంగా పిలుస్తారు. సంతాన వేణుగోపాలునిగా తమికులు పూజలు చేస్తారు. ఆ పేరునే తమ కుమారునికి పెట్టి దానితోనే పాత

ఇదీ నెల్లూరు చరిత్ర

తొలవ 14వ పేజీలో

వారఫలాలు

తేది 27-1-2007 నుంచి 2-2-2007 వరకు రవి మకరంలో; బుధుడు మకర, కుంభాల్లో; శుక్రుడు రాహువు కుంభంలో; కుజుడు ధనుస్సులో; గురువు వృశ్చికంలో; శని కర్కాటకంలో; కేతువు సింహంలో; మేష, వృషభ, మిథున, కర్కాటక రాశుల్లో చంద్రుడు సంచరిస్తారు.

పంచాంగం

28, 29 తేదీల్లో మీనలగ్నం ఉదయం 9.30 నుంచి 10.30గంటల మధ్య 28తేది తుల, వృశ్చిక లగ్నాలు 12.30 నుంచి 2.30 గంటల మధ్య 29తేది కన్య, తుల, వృశ్చిక లగ్నాలు రాత్రి 9.30 నుంచి 2.30 గంటల మధ్య 29 భీష్మ ఏకాదశి. 30, 31, 1, 2 తేదీల్లో బారాషహీద్ దర్గా వద్ద రొట్టెల పండగ.

జనవరి తిథులు

మాఘ శుద్ధ

27	శని	నవమి	ప.1.56గం.ల	వ
28	ఆది	దశమి	ప.12.35గం.ల	వ
29	సోమ	ఏకాదశి	ప.11.31గం.ల	వ
30	మంగళ	ద్వాదశి	ఉ.10.49గం.ల	వ
31	బుధ	త్రయోదశి	ఉ.10.30గం.ల	వ

ఫిబ్రవరి తిథులు

1	గురు	చతుర్థశి	ఉ.10.37గం.ల	వ
2	శుక్ర	పౌర్ణమి	ప.11.13గం.ల	వ

పి.ఎం.గోపాలాచారి,

16/1020, పొగతోట, నెల్లూరు - 1.



మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పాదం)

నూతనోత్సాహంతో పనులు ప్రారంభిస్తారు. గృహోపకరణాలు, వస్త్రాభరణాలు కొంటారు. సర్దుబాటు స్వభావం పెంచుకోవాలి. వ్యాపార విస్తరణకు కావలసిన ప్రణాళికలు రచిస్తారు. ఉద్యోగులకు అన్ని విధాలా బాగుంటుంది. పాత బంధు మిత్రులను కలుసుకొంటారు. ఉపయోగకరమైన పరిచయాలుంటాయి. అన్ని వృత్తుల్లోని వారికి బాగుంటుంది. విద్యార్థులకు విద్యాభ్యాసం చక్కగా సాగుతుంది.



వృషభం
(కృత్తిక 2,3,4 పా., రోహిణి, మృగశీర్ష 1,2 పా.)

ఈ రాశి వారికి ఈ వారం చాలా యోగకరమైనది. కుటుంబంలో అన్ని విధాలా బాగుంటుంది. అనుకొన్న పనులన్నీ సక్రమంగా జరుగుతాయి. ఆకస్మిక ధనలాభ అవకాశాలున్నాయి. ఆరోగ్య విషయంలో బాగుంటుంది. వ్యాపార రంగంలోని వారికి ఆదాయం బాగుంటుంది. కళా, సాఫ్ట్‌వేర్ రంగాలలోని వారికి అభివృద్ధి, నూతన అవకాశాలుంటాయి. రాజకీయులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు బాగుంటుంది.



మిథునం
(మృగశిర 3,4 పా., ఆర్ద్ర పునర్వసు 1,2,3 పా.)

గడిచిన వారాల కన్నా కొంత మేలు. హృదయానికి సంబంధించిన బాధలుంటాయి. కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత వున్నా భార్యాభర్తల సంబంధం దెబ్బతింటుంది. శాంతం వహించినా గొడవలుంటాయి. వ్యాపార రంగంలోని వారు కస్టమర్స్‌తో జాగ్రత్తగా వ్యవహరించాలి. ఏ వృత్తిలోని వారైనా సంస్థల అభివృద్ధికి నూతన ప్రణాళికలు రచిస్తారు. విద్యార్థులు అతికష్టంపై ఏకాగ్రత పెంచుకొంటారు.



కర్కాటకం
(పునర్వసు 4 పాదం, పుష్యమి, ఆశ్లేషలు)

ఉద్యోగాభివృద్ధిని సూచించే వారం. కొత్త ఉద్యోగాలు రావడం, ప్రమోషన్స్, ట్రాన్స్‌ఫర్ అవకాశాలున్నాయి. వ్యాపారం నత్తనడకన సాగుతుంది. వృత్తిలోని వారికి కూడా అంత మంచి వారం కాదు. స్పెక్యులేషన్ అవకాశాలు లేవు. కుటుంబంలో చిన్న చిన్న సమస్యలుంటాయి. సంతాన, వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. తల్లి ఆరోగ్యంలో కొంత మెరుగ్గా వుంటుంది. విద్యార్థులకు బాగుంటుంది.



సింహం
(మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం)

ఏ వృత్తిలోని వారికైనా చాలా మంచివారం. శ్రమ ఫలిస్తుంది. ధనాదాయం బాగుంటుంది. రాజకీయుల ఎత్తుగడలు మంచి ఫలితాన్నిస్తాయి. వ్యాపార రంగంలోని వారు అందునా స్త్రీలను ఆకర్షించే వస్తువుల వ్యాపారం చేసేవారు మంచి లాభాల్నార్జిస్తారు. ఉద్యోగులకు, విద్యార్థులకు బాగుంటుంది. దూర ప్రయాణాలుంటాయి. కుటుంబంలో సమస్యలుంటాయి. ఇంటాబయటా చిన్న చిన్న సమస్యలుంటాయి.




కన్య
(ఉత్తర 2,3,4 పా., హస్త, చిత్త 1,2 పా.)

మంచి లాభదాయకమైన వారం. నూతన బంధుమిత్ర సమాగమం వుంటుంది. మిత్రుల మూలంగా సహాయ సహకారాలుంటాయి. సోదరుల కోసం కొంత ఖర్చుల చేయవలసి వస్తుంది. కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత బాగుంటుంది. గృహోపకరణాలు కొంటారు. వ్యాపారాలు చేసేవారు రుణగ్రస్తులవుతారు. ఉద్యోగులకు అధికారులతో సమస్యలున్నా రావలసిన ఆదాయంలో ఎలాంటి లోపముండదు.



తులా
(చిత్త 3,4పా., స్వాతి, విశాఖ 1,2,3 పా.)

ఈ రాశి వారికి అనుకొన్నవి అనుకొన్న రీతిలో జరుగుతాయి. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. దూరం మిత్రుల్ని దీకాకు, దూర ప్రయాణాలుంటాయి. ఉద్యోగులకు మంచికాలం. అధికారుల ఆదరం లభిస్తుంది. పనులు సక్రమంగా సాగుతాయి. వ్యాపారులకు అధిక లాభాలుంటాయి. వృత్తిలోని మిశ్రమ ఫలితాలుంటాయి. కొంత శ్రమాధిక్యత వుంటుంది. గృహిణులకు మానసిక ప్రశాంతత, విద్యార్థులకు బాగుంటుంది.



వృశ్చికం
(విశాఖ 4పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ రాశి వారికి శారీరకంగా, మానసికంగా కూడా బాగుండదు. వృత్తిలో అంతగా సుఖసంతోషాలుండవు. ఉద్యోగులకు అధిక శ్రమ, అధికారుల ఒత్తిడి వుంటుంది. తోబిడువారి సహకారం అంతంత మాత్రమే. తల్లికి అనారోగ్య సూచన. దూర ప్రయాణాలుండవు. వ్యాపార రంగంలో వున్న వారికి బాగుంటుంది. గాయాలు తగిలే అవకాశముంది. సంతాన సుఖం వుంటుంది. విద్యార్థులకు బాగుంటుంది.



ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పాదం)

వారాంతంలో శ్రమాధిక్యత. అనుకొన్న పనులు సిదానంగా సాగుతాయి. ఆరోగ్య విషయంలో నడుము క్రింది భాగంలో అనారోగ్య సూచన. కుటుంబ సభ్యులతో సఖ్యత, సహకారం ఆశించినంత వుండదు. వస్తువాహనాల మూలంగా ఖర్చు వుంటుంది. విలువైన వస్తువులు పోగొట్టుకొంటారు. వ్యాపారులు జాగ్రత్తగా వుండాలి. ఉద్యోగులకు ధనాదాయ అవకాశాలున్నాయి. విద్యార్థులకు బాగుంటుంది.




మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా., శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.)

గడిచిన వారం కంటే బాగుంటుంది. ఇంటిలోని వారి ఆరోగ్య పరిస్థితి కుదుట పడుతుంది. కుటుంబ సభ్యుల మధ్య సత్సంబంధాలుంటాయి. బంధువుల రాకతో కొంత సందడి వుంటుంది. ధనాదాయానికి లోటు వుండదు. వ్యాపారులు మంచి లాభాల్ని గడిస్తారు. వృత్తిలోని వారికి ఆదాయ లోపముండదు. ఉద్యోగులు విధి నిర్వహణ చక్కగా చేసి అధికారుల మన్ననలు పొందుతారు. విద్యార్థులకు బాగుంటుంది.



కుంభం
(ధనిష్ఠ 3,4 పా., శతభిష, పూర్వాభాద్ర 1,2,3 పా.)

కాలం చక్కగా వెళ్లబుచ్చుతారు. సంతాన వివాహ ఆలోచనలు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగులకు మంచి ధనాదాయావకాశాలున్నాయి. వృత్తిలోని వారికి బాగుంటుంది. అన్ని వైపుల సఫలత వుంటుంది. ఆదాయం బాగుంటుంది. వారాంతంలో కుటుంబంలో సమస్యలుంటాయి. వ్యాపారులకు ప్రభుత్వాధికారుల ఒత్తిడి వుంటుంది. గృహోపకరణాలు కొంటారు. ఆస్తి సమకూర్చుకొనే ప్రయత్నాలు చేస్తారు. విద్యార్థులకు బాగుంటుంది.



మీనం
(పూర్వాభాద్ర 4 పాదం, ఉత్తరాభాద్ర, రేవతి)

పౌర సంబంధాలు దెబ్బతినే అవకాశాలున్నాయి. హఠాత్తుగా ఆరోగ్య భంగం ఏర్పడుతుంది. మర్మాయవాల్లో అస్వస్థత వుంటుంది. కుటుంబంలో మాట చెల్లుబాటు కాదు. గురువు కొంతవరకు మేలు చేయవచ్చు. భాగ్యం కలిసి వచ్చి ఆకస్మిక ధనలాభం వుంటుంది. వ్యాపారులు ఊహించిన ఫలితాలు పొందరు. ఉద్యోగులకు చక్కనికాలం. వృత్తిలోని వారికి బాగుంటుంది. ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు బాగుంటుంది.

"ఉత్తరం వేధ, స్త్రీలకు బాధ"

వై.రమామణి ఒంగోలు

★ అమ్మాయి చదువుకొన్నదీ, తెలివైనదీ అయినా ఇంటికి రాక తప్పలేదు!

అమ్మాయి జాతకం, ప్లాను ప్రకారం మీ ఇంట్లో ఉత్తర హద్దు నిర్మాణం, ఉత్తర వాయువ్యం మూత 'ఉత్తర వేధ' అయి అమ్మాయిని బాధిస్తున్నాయి. 'కుజ దోషం' లేదు.

వి.శశికళ చెన్నై

★ చాలా ఆరోగ్యస్తులు - ప్లాటు కొన్నాక కోలుకోలేక పోతున్నారు?

ప్లాటులో నైరుతి పెరగడమే గాకుండా జాతకంలో 'రాహుస్థితి' జరుగుతూ వుంది. ప్లాటు ఖాళీ చేసి శివ దర్శనం చేసుకోండి. గోమేధికం కుడి చిటికెన వ్రేలికి ధరింపజేయండి.

డా॥కుముదిని చెన్నై

★ అపార్టుమెంటు మొత్తం వాస్తు, ప్లాటు వాస్తు ఏది చూసుకోవాలి?

మొత్తంలో తీవ్ర దోషాలు లేకుండానూ, ప్లాటు వాస్తు నిక్కచ్చితంగా వుండేలాగానూ చూసుకోవాలి.

పి.కనకరత్నం కావలి

★ మా కుటుంబం ఎప్పుడూ జీవితంలో ఫెయిల్యూర్స్ ఎరుగదు, అబ్బాయి సంగతి ఎందుకిలా అయింది?

తూర్పు స్థలం లేకుండా పశ్చిమ స్థలం పెరగడం వల్ల 'ఇంద్రఫలచ్యుతి' జరిగి మగ సంతానంపై ప్రభావం పడింది. తూర్పు స్థలం కొనుగోలుకు అవకాశం వుంది కాబట్టి దాన్ని సరి చేయండి.

వై.చంద్రకళ నెల్లూరు

★ శుక్ర దశ స్నేహస్థితికి బొటన వ్రేలికి వజ్రం ధరించాలా?

శుక్రుడు మిత్ర స్థానమయితే 'వజ్రం' చూపుడు, చిటికెన వ్రేళ్లకు ధరించాలి. బొటన వ్రేలి స్థానం 'శుక్రస్థానమైనా దానికి ధరింపజేయరాదు.

ఎస్.శంకరబాయి నెల్లూరు

★ సర్పదోషం వుందంటున్నారు. అశ్వనీ నక్షత్రం, రాశి మేషం. పరిష్కారం చెప్పండి?

మీ వారి జాతకం పరిశీలిస్తే రాహు, కేతువులు శత్రుదశా సంచారులుగా కనిపించాయి. సర్పదోషం కాదు అందువల్ల శ్రీకాళహస్తీశ్వరుడికి 8,9 తేదీల్లో ప్రతినెలా, తొమ్మిది నెలల పాటు అర్చన జరిపించండి చాలు.

ఆర్.జగపతి తడ

★ మెట్లు మా యింటికి ఏ స్థానంలో వుండాలి?

ప్లాను ప్రకారం తూర్పు యింటికి, ఆగ్నేయం మెట్లు రావాలి. మీరు ఉత్తరం వైపు వాయువ్యంలో మెట్లు నిర్మించారు. వాస్తును ఇంటి దిశ, రాజ వీధిని బట్టి పాటించాలి.

పి.శాంతకుమారి గూడూరు

★ మెట్లు నైరుతిలో వచ్చాయి. అక్కడ రాకూడదంటున్నారు?

పశ్చిమ గృహానికి నైరుతి మెట్లు తప్పు కాదు. ఇంటికి వెనుక తూర్పు ఆగ్నేయంలో మెట్లు నిర్మించాలనడం సరికాదు.

కె.వి.సత్యనారాయణ సికింద్రాబాద్

★ తూర్పు, ఉత్తరం గోడలు, పశ్చిమ, దక్షిణం గోడలు ఏ పరిమాణంలో వుండాలి?

మీరు ఉత్తరంలో అన్నట్లు పశ్చిమ, దక్షిణాలు నాలుగు అడుగులు పెట్టి తూర్పు, ఉత్తరాలు మూడు అడుగులు పెట్టడం సరికాదు. ఎత్తు పల్లాలు అరడుగు (6అంగుళాలు)కు మించి వుండకూడదు.

వాస్తు సందేహాలు-సమాధానాలు
ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి
ఫోన్ : 6532337
4వ వీధి, గాయత్రినగర్
ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4.

సాక్షాత్కారం

కవిత

'పక్షి' పూర్తిగా రెక్కలు
విప్పితే గాని సంపూర్ణ ఆకారం
సాకారం కాదు -
మనసు ప్రక్షాళనతో శోభిస్తే కాని
మనిషి అంతరంగం
ఆవిష్కృతం కాదు -
ఒక్క కన్నీటి చుక్కయినా
తుడిస్తే కాని, మానవత్వానికి
సార్థక్యం లభించదు -
అక్షరాస్యతతో, క్రమశిక్షణతో
సాగితే కాని - వ్యక్తిత్వ విజయం
అజేయంగా నిలవదు -
జీవిత ఔన్నత్యాన్ని
అవగాహన చేసుకుంటే కాని
ప్రేమ పారదర్శకం కాదు -
అశ్రువుల అంకురానికి
మూలం శోధిస్తే కాని
కోరిక పూర్తిగా నిష్క్రమించదు -
మట్టికి, మొలకకూ మధ్య
అనుబంధం అర్థమయితే కాని
మానవీయత తీయగా వికసించదు -
మనసులోని కల్మషాలు
కరిగి, నిర్మలత్వం పొందితే కాని
మనసు హాయిగా హసించదు -
ఆశ సజీవ శ్వాసతో
స్వాగతిస్తే గాని - అనూహ్య ప్రపంచం
కళ్ల ముందు వాలదు -

మనలమనం పరిపూర్ణంగా
అర్పించుకుంటే కాని - భగవంతుని
సాక్షాత్కారం సిద్ధించదు -

- జయంపు కృష్ణ

మనసుకు శాంతి శృంగారానికి కాంతి



సెక్సాలజీ
డాక్టర్ జి.సమరం

కొందరు సెక్స్‌లో ఎంతో సమర్థవంతంగా పాల్గొంటూ వుంటారు. వారికి ఏనాడూ సెక్స్ గురించి ఎటువంటి అనుమానమూ రాదు. కాని అనుకోకుండా అకస్మాత్తుగా అంగస్తంభన వైఫల్యం కలిగి షాక్ కలిగిస్తుంది. ఇటువంటి అంగస్తంభన వైఫల్యం మనిషిని షేక్ చేస్తుంది. మనస్సుని కుదిపి వేస్తుంది. దాంతో అంతుపట్టని అనుమానాలు, భయాలు పురివిప్పుకుంటాయి. శారీరకంగా, మానసికంగా అలసినపుడు అంగస్తంభన వైఫల్యం కలగడం సహజం. మనస్సు ఒత్తిళ్లకి, ఆందోళనకి గురైనప్పుడు కూడా అంగస్తంభన వైఫల్యం కలుగుతుంది. కాని అర్థం పర్థంలేని ఆలోచనలు, అనుమానాలు వారిని ఒక కుదుపు కుదుపుతాయి.

సెక్స్ విషయంలో శారీరక అలసట, మానసిక అలసట నష్టం కలిగిస్తాయి. ఒత్తిళ్లు, ఆందోళనలు వుండకూడదు. తేలికైన మనస్సు సక్సెస్‌ఫుల్‌లో సెక్స్‌కి మూలం. సెక్స్‌కు ముందు మనస్సు తేలికపడే విషయాలు, సెక్స్ ఉత్తేజపరిచే విషయాలే మాట్లాడాలి. అలాకాక మూడ్ డల్ అయితే సెక్స్‌డౌన్ అవుతుంది. కొందరు మూడ్ ఎలివేట్ అవడం కోసమని ఆల్కహాల్ తీసుకుంటారు. రోజూ ఆల్కహాల్ తీసుకోవడం వల్ల దాని మోతాదు పెగ్ మీద పెగ్ పెరిగిపోతుంది. ఆల్కహాల్ వల్ల కోరికైతే కలగవచ్చుగాని సెక్స్ పెర్‌ఫార్మెన్స్ వుండదు.

క్రానిక్ ఆల్కహాలిక్స్‌లో తరచూ అంగస్తంభన వైఫల్యం కలుగుతుంది. దానికి ప్రధాన కారణం వారిలో ఆల్కహాలిక్ న్యూరైటిస్ పెంపొందడమే. ఆల్కహాల్ వల్ల సెక్స్ హార్మోను అయిన టెస్టోస్టిరాన్ లెవల్స్ కూడా తగ్గుతాయి. సెక్స్ వైఫల్యం కలిగిస్తాయి. కడుపునిండా భుజించి వెంటనే సెక్స్‌లో పాల్గొంటే అంగం సరిగ్గా స్తంభించదు. అందుకని భోజనం అయిన తర్వాత సెక్స్‌లో పాల్గొనడానికి గంటా - రెండు గంటలు వ్యవధి వుండాలి.

కొందరు పురుషులు సెక్స్ చేసి స్త్రీని మెప్పించాలని ఆరాటం చెందుతారు. ఇలా అతిగా ఆరాటం చెందేవారిలో ఎదురయ్యేది అంగస్తంభన వైఫల్యమే. వారి వైఫల్యానికి మూలకారణం అతిగా కలిగిన ఆరాటం అని తెలుసుకోరు. దాంతో వారిలో కంగారు కలుగుతుంది. ఏమయినా సరే అంగం స్తంభించాలని అనుకుంటారు. అది సెక్స్‌లో మరింత వైఫల్యానికి దారితీస్తుంది. సెక్స్ విషయంలో స్త్రీ, పురుషుల మధ్య పరస్పర ఆకర్షణ, సహకారం వుండాలి. "నీ సెక్స్ సుఖం -కోసమే నేను" అని స్త్రీ అనిపించాలి. అలాగే పురుషుడు కూడా స్త్రీకి అనిపించాలి. సెక్స్‌లో స్త్రీ నిరాసక్తంగా కనబడినా, నిర్లిప్తంగా కనబడినా అంగం స్తంభించదు. స్త్రీ నుంచి తగిన ప్రేరణ లేకపోతే పురుషునిలో కలిగిన కోరిక తగ్గుతుంది. స్త్రీ సెక్స్‌లో మరీ అతిగా ఆసక్తి చూపించినా పురుషునిలో అంగస్తంభన వైఫల్యం కలుగుతుంది. స్త్రీ సెక్స్ కావాలని అంతగా ఆరాటపడుతున్నప్పుడు ఆమె కోరిక మేరకు సెక్స్ చేయగలనా లేదా అన్న సందేహం అతనిలో ఏర్పడుతుంది. పురుషునికి ఎప్పుడూ తన సెక్స్ సామర్థ్యం మీద ఏ అనుమానాలు రాకూడదు. అనుమానం కల్గితే ఇక అతనికి ఎదురయ్యేది అంగస్తంభన వైఫల్యమే. సెక్స్‌లో పాల్గొన్నప్పుడు పురుషునికి నీరసం అనిపిస్తే ముసలితనం వస్తోందన్న అనుమానం కలుగుతుంది. 'ముసలితనం' భావం మనస్సులో మెదిలినట్లయితే డిప్రెస్సివ్ ఫీలింగ్ కలిగి అంగం స్తంభించదు. వ్యాపారాలు, ఉద్యోగాలు చేసే వాళ్లలో మానసిక ఒత్తిడి, ఆర్థిక ఇబ్బందులు, మానసిక వ్యధలు వుంటాయి. అవి సెక్సువల్ పెర్‌ఫార్మెన్స్‌ని దెబ్బతీస్తాయి.

కొంత వయస్సు వచ్చిన తర్వాత సెక్స్ మధ్యలోనే అంగం మెత్తబడటం జరుగుతుంది. దానికి కారణం దాంపత్య సంబంధాలలో బోర్‌డమ్ చోటు చేసుకోవడమే. భార్యని చూస్తే సెక్స్ ప్రేరణ లేకపోవడం, భార్య ఎడల ఆకర్షణ తగ్గడం ఇందుకు ముఖ్య కారణం. వయస్సు మీద పడుతున్న కొద్దీ స్త్రీలలో అందం తగ్గుతుంది. సంసారభారం పెరగడంతో సెక్స్ కంటే ఇతర విషయాల మీద మనస్సు ఎక్కువగా కేంద్రీకృతమవుతుంది. భర్త పక్కకి చేరినా యాంత్రికంగా ఆమె భర్తకు తోడ్పాటు అందించడమే తప్ప ఉద్వేగంతో, ఉల్లాసంతో, సెక్స్‌లో పాల్గొనదు. అందుకని తృప్తికరమైన దాంపత్య సంబంధానికి స్త్రీ ప్రధాన పాత్ర వహించాలి. ఆలోచనల్లో యంగ్‌గా వుంటే వయస్సు మళ్లిపోయినా సెక్స్ తరగడం అంటూ వుండదు. అంతా హ్యాపీయే!

ప్రశ్నలడగండి

సంసార జీవితంలో తలెత్తే సందేహాలు, సెక్సుపరమైన అనుమానాలు నివృత్తి చేయడానికి ప్రముఖ సెక్సాలజిస్ట్ డాక్టర్ ఇ.రాజగోపాలరెడ్డి ప్రతివారం ప్రశ్నోత్తరాల శీర్షిక నిర్వహిస్తారు. పాఠకులు స్వేచ్ఛగా ప్రశ్నలడగవచ్చు. ప్రశ్నలు పంపవలసిన చిరునామా.

ప్రశ్నలడగండి
జీవనరైతు
పొగతోట, నెల్లూరు - 524 001

60 ఏళ్లలో వయాగ్రా వద్దు

వి.కృష్ణమోహన్‌రావు నెల్లూరు

ప్రశ్న: నా వయస్సు 60 ఏళ్లు. రిటైర్డ్ వుద్యోగిని. పూర్తి ఆరోగ్యంతో వున్నాను. నా భార్య వయస్సు 53 ఏళ్లు. మూడేళ్ల క్రితం గర్భకోశం తీసేశారు. సంభోగ సమయంలో యోనిలో అంగప్రవేశం ఇబ్బందిగా వుంది. నేను వయాగ్రా మాత్రలు కూడా వాడుతాను. స్త్రీలలో కామాన్ని ప్రేరేపించే మందులేమైనా వుంటే తెలియజేయండి.

జవాబు: మీరు, మీ భార్య ముందు యూరాజలిస్ట్‌తో పాటు గైనకాలజిస్ట్‌ను కలిసి మీ సమస్యకు శారీరక సమస్య కారణమా అన్నది నిర్ధారించుకోవాలి. వీరివద్ద వైద్యం తర్వాత ఇంకా

సందేహం - సమాధానం
డా॥ఇ.రాజగోపాలరెడ్డి
సెక్సాలజిస్ట్, పాగతోట, నెల్లూరు

సమస్య వుంటే సెక్సాలజిస్ట్‌ను కలిసి కౌన్సెలింగ్ తీసుకోవాలి. దీంతో మీ సమస్యలు మటుమాయమవుతాయి.


తొరవ 14వ పేజీలో

సినిమా సమీక్ష
అల్లూరు రహీం

'యోగి' కాదు బాక్సాఫీస్ 'రోగి'

కన్నడంలో తక్కువ బడ్జెట్‌తో తయారైన జోగి చిత్రాన్ని భారీ హంగులతో తెలుగులో యోగిగా తీశారు. కానీ ఈ హంగులు ప్రేక్షకుల హృదయాలను రంజింప జేయలేక పోయాయి. ఈ మధ్య భారీ సెంటిమెంట్లు గుప్పించి తెలుగు నిర్మాతలు సినిమాలు తీసేస్తున్నారు. రాఖీ చిత్రం చెల్లి సెంటిమెంట్‌తో సాగితే యోగిలో తల్లి సెంటిమెంట్‌ను దట్టించారు. గత ఏడాది లక్ష్మీ వంటి విజయవంతమైన చిత్రాన్ని తీసిన దర్శకుడు వి.వి.వినాయక్ యేడాది గ్యాప్ తర్వాత తీసిన యోగి చిత్రంలో తల్లి ప్రేమకు, తల్వార్ల హీరోయిజం జతచేయడం నొప్పలేదు. ఈ తరం ప్రేక్షకులు చిత్రం చివరన విషాదాన్ని భరించలేరు.

యోగి చిత్రంలో చివరి సన్నివేశం గుండె బరువెక్కించడంతో ప్రేక్షకులు ఉస్సూరుమంటూ థియేటర్ నుంచి బయటకు వస్తారు. హైదరాబాద్‌లోని మాఫియా ముఠాల వెన్నులో చలి పుట్టించే యోగి నగరంలోనే వున్న తన తల్లిని కనుగొనలేక పోవడం, చివరికి ఆమె కడసారి చూపు కూడా దక్కక పోవడం వంటివి హీరోను ఉత్తభద్రయ్యను చేస్తాయి. పౌర్ణమి తర్వాత వచ్చిన యోగి చిత్రం హీరో ప్రభాస్‌కు నిరాశ మిగిల్చింది. ఆయనింకా కృష్ణంరాజును అనుకరించడం మానడం మంచిది. భారీ సెంటిమెంట్ వున్న ఈ చిత్రంలో వేణుమాధవ్, సునీల్, ఆలీ లాంటి తీసిన కామెడీ దృశ్యాలు కడుపుబ్బా నవ్విస్తాయి. బాస్ చిత్రంలో గుండ్రాయగా కనిపించే హీరోయిన్ నయనతార ఈ చిత్రంలో నాజూకుగా కన్నిస్తుంది. అయితే ఈ చిత్రంలో ఆమె పాత్రకు పరమార్థం లేదు. హీరో ప్రభాస్, ఆయన తల్లి శారద కలిసి తరచూ వేస్తూ కనిపించే చిందు దృశ్యాలు ప్రేక్షకులకు రోత పుట్టిస్తాయి. అయితే రమణ గోగుల సంగీతం అందించిన పాటల్లో ఓరోరీ యోగి నన్ను కొరికేయ్‌రో, నీ యిల్లు బంగారం కాను విసనింపుగా వున్నాయి. పాటల్లో రచయితలు శృంగార రసం ఒలికించారు. హీరోయిన్, హీరోను వుద్దేశించి పలుకను నేను.. బలపం నీవు... రాయకుండా వెళ్లకు అనడం, సరసాల క్షేత్రం చూపిస్తానడం వంటి విరుపులు రమణ గోగుల తన సంగీత హోరులో మింగేసి రక్షించాడు.



నెల్లూరీయుడు మాటల రచయిత రాజేంద్రప్రసాద్ చాలా రోజుల తర్వాత కాస్త కరుకైన మాటలు ఈ చిత్రంలో వ్రాశాడు. మీడియా గొడవకు జనం అలవాటు పడిపోయారు. రౌడీల పుణ్యమంటూ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పెరిగింది. పెళ్లాం కొడితే ఏడ్చేది బాత్రూంలో. అమ్మాయిలు వద్దంటేనే వెనుకబడతారు. గత జన్మలో పాపపుణ్యాలే ఇప్పటి జీవితాన్ని నిర్దేశిస్తాయి. వీటిలో మచ్చుకు కొన్ని

కథలోనికి వస్తే కర్నూల్ జిల్లా బేతంచర్ల గ్రామంలో కోలాటం నేర్పే గురువు రామ్మూర్తి (చలపతిరావు) కుమారుడు ఈశ్వరప్రసాద్ (ప్రభాస్), తల్లి శాంతమ్మ (శారద) అంటే అతనికి పంచ ప్రాణాలు. తల్లి గారాబం వల్ల గ్రామంలో పనీపాట లేకుండా తిరుగుతుంటాడు. తండ్రి చనిపోవడంతో మిత్రుడు బాష (ఆలీ) సలహాతో హైదరాబాద్ బయలుదేరుతాడు. అక్కడ మాఫియా ముఠా నాయకుడు నర్సింగ్ (ప్రదీప్ రావత్)ను మరో ముఠా నాయకుడు కోటేశు (కోట శ్రీనివాసరావు)ను చంపబోగా హీరో రక్షిస్తాడు. భద్రన్న (చంద్రమోహన్) టీ కొట్టులో పనిచేసి తల్లికి బంగారు గాజులు చేయించుకొని గ్రామానికి బయలుదేరే సమయంలో నర్సింగ్ అతని సోదరుడు సైదులు (సుబ్బరాజు) హీరో తల్లిని నిందిస్తారు. దీన్ని భరించలేకపోయిన హీరో నర్సింగ్‌ను నరికి పోగులు పెడతాడు. అప్పటి నుంచి హీరో యోగిగా మారుతాడు. కుమారుని కోసం శారద కూడా సిటీ వచ్చి జర్నలిజం విద్యార్థిని నందిని (నయనతార) ఇంట వుంటుంది. యోగి నగరంలోని మాఫియాను అదుపు చేయడంతో ప్రత్యేక క్రేజ్ తెచ్చుకొంటాడు. హీరోయిన్, యోగిని ఇంటర్వ్యూ చేయను వెళ్లి, అతని ప్రేమలో పడుతుంది. మారిపోవాలంటూనే పెద్ద రౌడీగా ఎదిగిన కొడుకును తల్లి చూడకుండానే కన్నుమూస్తుంది. కొడుకు ఆమె కడసారి చూపు చూడకుండానే తనే దగ్గరుండి విద్యుత్ దహన వాటికలో బూడిద చేయిస్తాడు. ఆ తర్వాత విషయం తెలుసుకొని వెక్కివెక్కి ఏడ్చినా ఫలితముండదు. ఈ ఏడ్పులు చూసి ప్రేక్షకులు చిరెత్తి పోవడం, కథ ముగియడం జరుగుతుంది. యోగి చిత్రాన్ని కడప మేయర్, రాష్ట్ర ముఖ్యమంత్రి బావమర్ది పి.రవీంద్రనాథ్‌రెడ్డి సమర్పించినా ప్రేక్షకులు ఆదరించలేదు.

కమల్ కళ్లలో అసిన్



బహుభాషా నటుడు కమల్ హాసన్ మంచి నరసుడు. హీరోయిన్లను పొగిడి తనవెనుక నటించేట్లు చేస్తాడు. సిమ్రాన్, గౌతమి ఆ విధంగా నడచిన వారే. అందమైన హీరోయిన్ అసిన్ కూడా తనను కమల్‌హాసన్ పొగిడారని చెప్పింది. దశావతారం చిత్రంలో నన్ను కమల్‌హాసన్ హీరోయిన్‌గా ఖుక్ చేయ మన్నారట. షూటింగ్‌లో ఆయన నా నటన చూసి ఈ అమ్మాయి బాగా నటి స్తోంది. మనం తమిళతారలు చాలా బాగా చేస్తారనుకొంటాం. కానీ ఈ మలయాళం అమ్మాయి తమిళ డైలా గులు బాగా చెబుతుందని దర్శకుడు కె.ఎస్.రవికుమార్‌కు చెప్పారట. ఈ



ప్రశంసకు ఎంతో సంతోషమేసిందని చెప్పుకొచ్చింది. తమిళనాడులో నిర్వ హించిన ఒక సర్వేలో అందమైన నటి అసిన్ అని తమిళ యువకులు ఏకగ్రీవంగా చెప్పారు. అటువంటప్పుడు అసిన్ జాగ్రత్తగా వుండక పోతే ఎలా?

సాదాగా సదా



జయం చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకుల మనసులు దోచిన సదాను అపరిచితుడు చిత్రం అగ్రస్థానంలో నిలిపింది. ఒక్కసారిగా ఎడాపెడాగా వరికిమాలిన సినిమాలన్నీ ఒప్పుకోవ దంతో అవన్నీ ఫట్‌మన్నాయి. వున్నాలే... వున్నాలే చిత్రంలో సదా మేకప్ లేకుండా నటిస్తోంది. మేకప్ లేకుండా నటించాలని చిత్ర దర్శకుడు తీవా చెప్పినప్పుడు మొదట షాక్ తిన్నాను. ఆ తర్వాత రషెష్‌లో చూస్తే చాలా అందంగా కనిపించాను. ఈ సినిమా మొత్తం ఆస్ట్రేలియాలో తీశారు. అక్కడ నైట్ లైఫ్ ఎక్కువ. నైట్ పార్టీలంటే నాకు ఎలర్జీ. ఎన్ని తిప్పలు పడ్డానో అం టోంది సదా.



కత్తి మీద సాము

సినిమాల్లో అందాల తారలు అన్ని రకాల యాక్షన్ సన్నివేశాల్లో స్వయంగా తామే రిస్క్ తీసుకొని నటిం చేందుకు ముందుకు వస్తున్నారు. యుద్ధ విద్యలు నేర్చుకోవడంలో ప్రియాంక చోప్రా అమితాసక్తిని ప్రదర్శిస్తోంది. డాన్ చిత్రంలో యాక్షన్ సన్నివేశాల కోసం ఈమె ప్రత్యేకంగా నెలరోజులు శిక్షణ తీసుకుంది. తను తాజాగా నటిస్తోన్న 'ద్రోణ' చిత్రంలోని యాక్షన్ సీన్స్ కోసం కూడా ఈ అందాల తార 45 రోజుల పాటు నిపుణుల పర్యవే క్షణలో కొత్త విద్యను నేర్చుకొంది. 'గాట్కా' అనేది ఓ రకం కత్తివిద్య. దీన్ని సిక్కు యుద్ధవీరులు తరతరాలుగా అభ్యసిస్తున్నారు. గాట్కా నేర్చుకొంటున్న సమయంలో రెండుసార్లు గాయ పడినట్లు ప్రియాంక చెప్పింది. జోధా అక్బర్ చిత్రం కోసం ఐశ్వర్యరాయ్, సుస్మితాసేన్‌లు కూడా ప్రత్యేక ఫైటిం గ్‌లు నేర్చుకొన్నారు.

లైలా మళ్లీ వచ్చింది

తెలుగు, తమిళ చిత్రాల్లో గుర్తింపు తెచ్చుకొన్న లైల పెళ్లాడేసి ఎటో వెళ్లిపోయింది. రంగు పిచ్చి పడితే




వదలదంటారు. మళ్లీ నటిస్తానని ఇటీ వల చెన్నై వచ్చి చెప్పింది. మంచి చిత్రాల్లో నటిస్తా. చక్కని స్క్రిప్ట్‌తో ఎవరైనా తనను ఆహ్వానిస్తే మళ్లీ చెన్నై వస్తానంటుంది.

విప్పితే తప్పేముంది



తెలుగు సినిమాలు స్వామి, ఛత్రపతి, పోకిరి, భాగ్యలక్ష్మి బంపర్‌డ్రా, యోగి చిత్రాల్లో ఐటమ్ సాంగ్స్‌తో ప్రేక్ష కుల మనసు దోచి బిజీ అయిన ముమైత్ ఖాన్‌కు అబ్బాయిలంటే అసలు పడ దట. ఇటీవల హైదరాబాద్ వచ్చిన ఆమె ఈ విషయమై మాట్లాడుతూ అబ్బాయిల మనస్తత్వాలు నాకు సూట్ కావు. నన్ను మగరాయుడనవచ్చు. టీషర్ట్, బనియన్లు వేసుకొని తిరగడ మంటే ఇష్టం. బట్టల మీద పూసలు కుట్టించుకోవడం, పచ్చ పొడిపించుకోవ డమంటే భలే సరదా. అందరూ ముమైత్ ఎక్స్‌పోజింగ్ చేసేస్తోందని నోళ్లు నొక్కు కుంటున్నారటగా? అటువంటి వారికి ఒకమాట. ఒక్క నిమిషం ఆలోచించండి. మనం అశోకుని కాలంలో బతకడం లేదు. మనం 2007లో వున్నాం. అం దుకు సంతోషపడాలి. మనచూపు ముం దుకే సాగాలి గానీ వెనుకకు కాదు. ఎక్స్ పోజింగ్ ఏదో చెడు పని అయినట్లు చూస్తున్నారు. ఫ్రీగా ఫీలవ్వండి. ఎవరి వృత్తి వాళ్లది. చేసుకోనివ్వండి అంది.

సీంపాదన తర్వాతే పెళ్లి



తెలుగు, హిందీ చిత్రాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొన్న అమీషా పటేల్ ఈ మధ్య సినిమాల్లో కనపడడం లేదు. ఈ విషయమై ఆమెను అడిగితే సినీ పరిశ్రమలో నెట్టుక రావడం కష్టం. ఇక్కడన్నీ గ్రూపులే. ఆ మనస్తత్వాలను అర్థం చేసుకోవడానికి ఇన్నాళ్లు పట్టింది. నేను ఇంటి పక్షిని కావటం, పుస్తకాలతో కాలక్షేపం చేయడం వంటి వ్యాపకాలతో సరైన కెరీర్ నిర్మించుకోలేదు. ఐదేళ్ల వరకు పెళ్లి చేసుకోను. ఇంకా నటించి బోలెడంత సంపాదించి ఆ తర్వాత ఎవరినో ఒకడ్ని పెళ్లి చేసుకొంటానంటుంది.

మోడలింగ్ నుంచి వెండి తెరపైకి!

మాడల్‌గా కెరీర్‌ను ప్రారంభించిన అందాల భామ శీతల్ మీనన్ నటిగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. శీతల్ నటించిన భ్రమే, దస్ కహానియా చిత్రాలు ఈ యేడాది విడుదల కానున్నాయి. దక్షిణాది చిత్రాల్లో కూడా నటిం చేందుకు ప్రయత్నిస్తున్న ఈ బాలీవుడ్ సుందరి స్వస్థలం నాసిక్. 2004లో కింగ్‌ఫిషర్ క్యాలెండర్ కోసం స్విమ్‌సూట్ క్యాం పైన్‌లో పాల్గొనే అవకాశం వచ్చినా నా శరీరాకృతి సరిగా లేనందున దాన్ని తిరస్కరించారు. మరుసటి ఏడాది ఆ క్యాలెండర్ పైనే కనిపించాను. ప్రస్తుతం నటిగా రాణిం చేందుకు ప్రయత్నించడమే నా ముందున్న లక్ష్యం. అందుకే ప్రేమ వ్యవహారాల జోలికి పోవడం లేదు. నటిగా ఆదరించ మని కోరుతుంది శీతల్.

సొంపులు చూపాల్సిందే

చేసిన ఎక్స్‌పోజింగ్‌కు ఒకవైపు సిగ్గు పడుతున్నా, మరోవైపు గ్లామర్ ప్రదర్శనే తనకు అవకాశాలు తెచ్చి పెడుతున్నట్లు చెప్పుకొచ్చింది. ఇలియానా ప్రస్తుతం ఆట, మున్నా చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు చిత్రాల్లోనూ ఇలియానా అం దాలు మరింత చూపక తప్పేట్లు లేదు. ఈ విషయమై ఇలియానా మాట్లాడుతూ సినిమాల్లో పర్‌ఫార్మెన్స్‌కు అవకాశం వుంటేనే ఎక్కువకాలం మనగలుగుతా మనే అభిప్రాయంపై తనకు అట్టే నమ్మ కం లేదంటుంది. అందంగా వున్న వయసులో ఎవరైనా దానికే ప్రాధాన్యం ఇస్తారనీ, గ్లామర్ తారగా పేరు తెచ్చుకోవడం ఆషామాషీ విషయం కాదనీ తెగేసి చెబుతుంది.



యువతరం కలలరాణి ఇలి యానా, ఖతర్నాక్ చిత్రంలో తాను

వేద బాధలెన్నో

తెలుగమ్మాయి వేద హీరోయిన్‌గా తెలుగు పరిశ్రమలో నిలదొక్కుకోను తలక్రిందులుగా తపస్సు చేస్తుంది. అయినా అదృష్టం కలిసి రాలేదు. నువ్వొస్తానంటే నేనొద్దంటానా, కొంచెం టచ్‌లో వుంటే చెబుతాను, శ్రీరామదాసు, సామాన్యుడు చిత్రాల్లో గుర్తింపు కల్గిన పాత్రలు పోషించినా ఆశించినంతగా అవకాశాలు రాలేదు. దీంతో క్లాసికల్ డ్యాన్సర్ అయిన వేద తన పేరు వేదశాస్త్రిగా మార్చుకొని త్రిభాషా చిత్రం బ్యాంక్‌లో నటిస్తోంది. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో నిర్మించే ఈ చిత్రంలో జాకీష్రాఫ్,



రాహుల్‌దేవ్, అబ్బాస్ నటిస్తున్నారు. మారుతున్న కాలానుగుణంగా గ్లామర్ పాత్రలు కూడా చేస్తానంటుంది.

వరి మెడ విరుస్తున్న తెగులు

ఈ సీజన్‌లో వరికి మెడవిరుపు తెగులు సోకడంతో రైతులు అల్లాడిపోతున్నారు. జిల్లాలో ప్రస్తుతం వున్న వాతావరణ పరిస్థితులలో పగలు వేడి 28.30 డిగ్రీల సెంటీగ్రేడ్, రాత్రి వేడి 18.22



డిగ్రీల సెంటీగ్రేడ్ వున్నాయి. దీంతో మెడ విరుపు తెగులు విజృంభిస్తుంది. మెడ విరుపు తెగులుతో పాటు ఎండాకు తెగులు, మానిపండు తెగులు, పాము పొడ తెగులు వరిపంటకు సోకే అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

మెడవిరుపు లక్షణాలు

ఆకుల మీద నూలుకండె ఆకారపు ముదురు గోధుమరంగు అంచు కలిగి, మధ్యలో బూడిదరంగు మచ్చ లుండి ఆకులు ఎండిపోయినట్లు కన్పిస్తాయి. ఈ తెగులు వెన్నుపై ఆశించినపుడు, వెన్ను విరిగిపోతుంది. 5శాతం ఆకులపై ఈ లక్షణాలు కనిపిస్తే ట్రైసైక్లోజోల్‌ను 75 శాతం, 0.6గ్రాములు లేదా ఎడిఫెనపాస్ ఒక మిల్లీ లీటరు, లీటరు నీటికి కలిపి 2 లీటర్ల మందు ద్రావణాన్ని ఎకరాకు పిచికారి చేయాలి.

పాము పొడ తెగులు

పాలం గట్ల ప్రక్కన వేసిన పైరు, మూడు పిడికిళ్ల పైరులకు పాము పొడ వంటి మచ్చలు ఏర్పడి పైరు ఎండుగడ్డిలా మారిపోతుంది. దీని నివారణకు ప్రొడికొనజోల్ ఒక మిల్లీ లీటరు లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి 15 రోజులలో రెండుసార్లు రైతులు పిచికారి చేయాలని నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా॥వి.పెంచలరెడ్డి చెబుతున్నారు.

మానిపండు తెగులు

ఈ తెగులు పూతదశలో వస్తుంది. అండాశయం శిలీంధ్రాల వల్ల ఆకుపచ్చ ముద్దగా, పసుపురంగుగా మారి చివరకు నల్లబడి పోతుంది. ఈ తెగుళ్లు ఎక్కువగా కొడవలూరు, విడవలూరు, అల్లూరు, బుచ్చి, కోవూరు మండలాల్లో కనిపిస్తుంది. పూత దశలో ఎక్కువ మంచు, వర్షపు జల్లులు, గాలిలో ఎక్కువ తేమ వుంటే ఈ తెగులు సోకుతుంది. దీని నివారణకు కార్బన్ ఓటిమ్ ఒక గ్రాము లేదా కాపర్ ఆక్సిక్లోరైడ్ 2.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి వెన్నులు పైకి వచ్చే ముందు పిచికారి చేయాలి.



నెల్లూరు పోలీసాఫీసు సెంటర్‌లో స్వర్ణవేదిక కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి. ప్రక్కన ఎస్పీ లక్ష్మీరెడ్డి, మండపం అధినేతలు రాజాశ్రీనివాసరావు, మల్లికార్జునరావు.

ఎండాకు తెగులు

ఇది బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఆకు చివరి అంచుల నుంచి పసుపు రంగు, నీటి రంగుల మచ్చలు ఏర్పడి, ఆకుపై నుండి కిందకు ఎండిపోతాయి. గాలిలో తేమ ఎక్కువగా వుండి మంచు, వర్షపు జల్లులు, మేఘాలుండి, గాలివాన వుంటే నీటి ద్వారా ఇతర పొలాలకు వ్యాపిస్తుంది. పగటి ఉష్ణోగ్రత 30 డిగ్రీల సెల్సియస్ వున్నపుడు నత్రజని ఎరువులు ఎక్కువగా వాడినట్లయితే ఈ తెగులు మరింత ఉధృతమవుతుంది. రైతులు నత్రజని ఎరువులు వేయడం తాత్కాలికంగా నిలిపివేయడం మంచిది. నత్రజని, పొటాష్ ఎరువులను తట్టుకునే ఎంటియు -4870 రకాలను రైతులు సాగు చేయాలి.

జనార్ధనరెడ్డికి అనారోగ్యం

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారు స్వల్పంగా అనారోగ్యానికి గురయ్యారు. ఉదృతమైన జ్వరం, దాని మీద వచ్చిన సమస్యలతో నాలుగు రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొంద వలసి వచ్చింది. 23తేది సాయంత్రం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు.



ఇప్పుడు కొంత నయంగా వుంది.

చింతవరం సభ ఆయన్ను ఇంత నలతకు గురిచేసింది. తన స్వగ్రామాల పరిధిలో పారిశ్రామిక వాటిక నిర్మితమౌతున్న సంబరంలో ఆ సభ ఏర్పాట్లలో తలమునకలుగా వ్యవహరించారాయన. అది అసలే ఇసుక ప్రాంతం. ముఖ్యమంత్రి హెలికాప్టర్‌తో వాతావరణం నిండా దుమ్ము నిండిపోయింది. మరొక ప్రక్క మందుకాలం. వీటి వీటిసీ లెక్క చేయకుండా తిరిగే వయస్సు కాదు. దాని ప్రభావమే ఈ అనారోగ్యం.

జనార్ధనరెడ్డి గారు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని మనసారా ఆకాంక్షిస్తున్నాము.



బొత్సా

మొదటి పేజీ కొరవ

ఎక్కడా ముఖ్యమంత్రి మీద నిందలేక పోయినా; తాను చెప్పిన మాట వినాలని, తన ఇష్ట ప్రకారమే జరగాలని ఒత్తిడి చేయడం ద్వారా, స్వతంత్ర వైఖరి అవలంభించాడు బొత్సా. ముఖ్యమంత్రి పట్ల ఏ మాత్రం భయంలేని తనం ఇది. దీని ప్రభావం త్వరలో జరగనున్న శాసనమండలి అభ్యర్థిత్వాల ఎంపికపై పడుతుందని ముఖ్యమంత్రి అంతరంగికులు భయపడుతున్నారు. జిల్లాలో శాసనమండలి సభ్యత్వాలు ఆశిస్తున్న వారికి, ప్రస్తుత ఎమ్మెల్యేలకు సఖ్యత లేదు. పాత కాంగ్రెస్ వాదులకు కాక, తాము చెప్పిన వారికే ఈ పదవులు పంచాలన్నది ఎమ్మెల్యేల కోరిక. కానీ శాసన మండలి మొత్తాన్ని తన అనుచర గణంతో నింపుకోవాలని ఆలోచిస్తున్నారు ముఖ్యమంత్రి.

బొత్సా తిరుగుబాటు తత్వాన్ని చూసి, ఎమ్మెల్యేలు కూడా అదే ధోరణికి మళ్లుకుంటే ఒక్క శాసనమండలిలోనే కాక, ఇతరత్రా కూడా ఇబ్బందులు తప్పవు. ఈ ధిక్కార స్వరాన్ని కఠినంగా అణిచి వేసి, భవిష్యత్తులో తలెత్తి చూడాలనుకునే వారికి హెచ్చరిక చేయడం ఒక్కటే దీనికి పరిష్కారం. అయితే బొత్సా విషయంలో ముఖ్యమంత్రికి ఆ స్వేచ్ఛ లభిస్తుందా అన్నది అనుమానమే.

5కోట్లతో ప్రతిపాదనలు

7వ పేజీ కొరవ

తాడిపర్తిపాళెం, పొదలకూరు మండలంలో మొగళ్లూరు, ఆత్మకూరు మండలంలో ఆర్ఎస్పల్లి, ఎఎస్పేట మండలంలో శ్రీకొలను, మర్రిపాడు మండలంలో నందవరం, సంగం మండలంలో కొరిమెర్ల, మనుబోలు మండలంలో మడమనూరు, డివిసత్రం మండలంలో ఏకొల్లు గ్రామాల రోడ్లు నిర్మించనున్నట్లు ఎస్ఇ చెప్పారు. ఈ గ్రామాల్లో రోడ్లన్నింటిని ఇందిరమ్మ పథకంలో భాగంగా నిర్మించనున్నారు. అదేవిధంగా ఉదయగిరి నియోజకవర్గంలో ఆర్ఐడి పథకం కింద 17 రోడ్ల పనులు మంజూరు కాగా వీటిలో 13 రోడ్లు పూర్తి చేశామన్నారు. ఇందుకు 10 కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇవి కాకుండా ఆర్ఐడిఎఫ్ ఫేజ్ -6 కింద 21 పనులకు సుమారు 25కోట్ల రూపాయలకు ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారాయన.

శాసనమండలి

మొదటి పేజీ కొరవ

కావు. అంతదాకా ఆగే ఓపిక రాష్ట్రంలో ఏ కౌన్సిల్ అభ్యర్థికి లేదు. ఇప్పటికే కుర్చీ ఎక్కడం కోసం తహతహలాడి పోతున్నారు వారు. కానీ ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘానిదే తుది నిర్ణయం తప్ప ప్రభుత్వ పరంగా, రాజకీయంగా చేయగలిగింది ఏదీ లేదు. మరొక ప్రక్క హైకోర్టులో కేసుల మీద కేసులు పడుతున్నాయి. గ్రామ సర్పంచ్ వాజ్యం ఒకటి నడుస్తున్నది. ప్రయివేటు ఉపాధ్యాయుల వివాదం మరొకటి వుంది. తాజాగా పట్టభద్రుల ఓటర్ల జాబితాపై కూడా వ్యాయస్థానానికి వెళ్లే ఆలోచనలో కొందరున్నట్లు తెలుస్తున్నది. వీటిలో ఏ ఒక్క దానిపైన హైకోర్టు తీర్పు వ్యతిరేకంగా వచ్చినా, మొత్తం కథ మొదటికి వస్తుంది. మొత్తానికి శాసనమండలి అభ్యర్థిత్వాల కోసం ప్రాకులాడే వారికి చకోర పక్షి జాతకం తప్పేట్లు లేదు.

పల్లెబాట

7వ పేజీ కొరవ

ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముత్తుకూరు నుంచి కృష్టాపట్నం వెళ్లాలంటే వాహనాలు ప్రక్కన పెట్టాల్సిందే. ఈ రోడ్డు పైన రెండు అడుగుల్లోతు గుంటలు పడ్డాయి. ముత్తుకూరు నుంచి కృష్టాపట్నం, శంబునితోపు అయ్యవారి కండ్రిగ, నక్కలమిట్ట, మామిడిపూడి, ముసునూరువారిపాళెం తదితర గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వాన్న స్థితిలో వున్నాయి. ఈ గ్రామాల నుంచి నిత్యం ప్రజలు మండల కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వెళ్తుంటారు. కృష్టాపట్నం రోడ్డు సరిగా లేకపోవడంతో బస్సు నిర్ణీత సమయానికి రాకపోవడంతో గ్రామస్తులు అవస్థలు పడుతున్నారు.

శిక్షలా??

7వ పేజీ కొరవ

లకు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు అవస్థలు పడుతుంటే, ఉన్న ఉపాధ్యాయులను ప్రభుత్వం ఇతరత్రా కార్యక్రమాలకు వినియోగించడం వల్ల ఉపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. స్కూలు కాంప్లెక్స్ నిర్వహణ, పిల్లల అభ్యసనాభివృద్ధి, పిల్లల భాషాభివృద్ధి కార్యక్రమాలకు ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులను పర్యవేక్షకులుగా విధులు అప్పగిస్తున్నందువల్ల విద్యావిధానం పూర్తిగా భ్రష్టు పట్టిపోయే పరిస్థితి నెలకొందనే అభిప్రాయాన్ని ఉపాధ్యాయులే వ్యక్తం చేస్తున్నారు.

మాదాసు

మొదటి పేజీ కొరవ

ధరం లేకుంటే, కాళ్లు చేతులాడడం లేదిపుడు. ముఖ్యమంత్రి ప్రియ మిత్రుడు కెవిపి రామచంద్రరావును కూడా మాయ చేసి, బుట్టలో వేసుకున్నాడు గంగాధరం. కేశవరావు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలలో తన కోటా కోసం ముఖ్యమంత్రికి సమర్పిస్తున్న జాబితాలో మొదటి పేరు మాదాసు గంగాధరందే అని చెప్తున్నారు. అదృష్టమంటే అట్లా వుండాలి మరి.

ఈ పరిణామాన్ని నెల్లూరు జిల్లా వాదులు ఎట్లా స్వీకరిస్తారో వేచి చూడాలి.

యోగా

8వ పేజీ కొరవ

నేర్చుకొని ఎన్నో బహుమతులను గెలుచుకొంది. 2004లో రాష్ట్ర స్థాయి యోగాసనాల పోటీల్లోనూ పాల్గొని తన ప్రతిభను ప్రదర్శించింది. 2005లో జరిగిన మద్రాస్ తెలుగు మహాసభల్లో పాల్గొని తన యోగాసనాలతో ప్రముఖుల మన్ననలు పొందింది.

సంతానం

9వ పేజీ కొరవ

పుస్తకాల విక్రయంలో ఒక చిరునామాగా ఖ్యాతి గడించారు చెళ్లపిళ్లా అయ్యంగార్. నేటికీ ఆయన పిల్లలు పాత పుస్తకాలు తక్కువ ధరకు అందిస్తూ వున్నారు. మెడికల్ బుక్స్, ఇంజినీరింగ్ వివిధ విభాగాలకు చెందిన పుస్తకాలు, కంప్యూటర్ పుస్తకాలు, జెనిటిక్స్, ఎన్సైక్లోపీడియా, లా పుస్తకాలు, పూజా పుస్తకాలు, పురాణాలు, కథలు, ఇంగ్లీషు నవలలు... ఇంతెందుకు ఎల్కెజి నుంచి పిజి వరకు అన్ని పాఠపుస్తకాలు అతి తక్కువ ధర లకే సంతానం అండ్ కో లో దొరుకుతాయి.



స్వర్ణభారత్ ట్రస్ట్

ఉ త్స వం

26, 27 జనవరి, 2007

గుజరాత్‌ను
దేశంలో నెం.1 రాష్ట్రంగా తీర్చిదిద్దిన
ముఖ్యమంత్రి
శ్రీ నరేంద్ర మోడీ



గ్రామీణాభివృద్ధికి
స్ఫూర్తి ప్రదాత
శ్రీ ఎం. వెంకయ్యనాయుడు
పార్లమెంటు సభ్యులు



స్వర్ణభారత్ 5వసంతాలు విజయవంతంగా, పూర్తి చేసుకున్న సందర్భంగా
మీతో కలసి **ఉత్సవాన్ని** జరుపుకోవాలని మిమ్మల్ని హృదయపూర్వకంగా **ఆహ్వానిస్తున్నది.**

26 జనవరి 07 శుక్రవారం
జాతీయ పతాక ఆవిష్కరణ
ఉ॥ 9:30 నుండి మ॥ 2 గం.ల వరకు
మహిళలు, పిల్లలకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభం
ఉ॥ 10:30 గం.లకు
వ్యవసాయరంగం ముందున్న సవాళ్లు - చర్చా గోష్ఠి
ప్రధాన ఉపన్యాసం :
పద్మవిభూషణ్ ప్రొ॥ ఎం.ఎస్.స్వామినాథన్
ప్రపంచ ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రజ్ఞులు.
సభాధ్యక్షులు
శ్రీ ఎం.వెంకయ్యనాయుడు, ఎం.పి
వక్తలు:
శ్రీ వడ్డే శోభనాద్రీశ్వర రావు,
వ్యవసాయ శాఖ మాజీ మంత్రి
శ్రీ పెద్దిరెడ్డి చంగల్ రెడ్డి
రైతు సమాఖ్య నాయకుడు
శ్రీ యలమంచిలి శివాజి,
మాజీ పార్లమెంట్ సభ్యులు
శ్రీ కాకాని గోవర్ధన్ రెడ్డి,
జిల్లా పరిషత్ చైర్మన్
మరియు ఇతర వ్యవసాయరంగ శాస్త్రవేత్తలు పాల్గొంటారు.

ఉత్తమ ఆరోగ్యం సౌష్టవం కల్గిన ఎద్దులు, పాల్గేళ్ల ప్రదర్శన
ముప్పవరపు ఫౌండేషన్ వారిచే బహుమతి ప్రదానం.

ప్రారంభకులు



పద్మవిభూషణ్, ప్రొఫెసర్
ఎం.ఎస్. స్వామినాథన్
ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రజ్ఞులు

గ్రామీణ భారత్ సేవలో
5
వసంతాలు

27 జనవరి 07 శనివారం
ఉ॥10.30గం.లకు
స్వర్ణభారత్ సేవాకార్యక్రమాలలో మరో మైలు రాయి
బొల్లినేని రమణయ్యనాయుడు స్మారక
పెద్దల ఆశ్రమం ప్రారంభోత్సవం
ప్రారంభకులు
గౌ॥శ్రీ నరేంద్రమోడి,
సభాధ్యక్షులు
శ్రీ ఎం.వెంకయ్యనాయుడు, ఎం.పి
ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నూతన భవనం ప్రారంభోత్సవం
ప్రారంభకులు
శ్రీ జి.వి.కృష్ణారెడ్డి,
ప్రముఖ పారిశ్రామికవేత్త
విశిష్ట అతిథులు :
శ్రీ బి.రవిచంద్ర, IAS, జిల్లా కలెక్టర్.
శ్రీ బొల్లినేని కృష్ణయ్య, మాజీ M.L.A.
స్వయం సహాయక బృందాలకు రుణాల పంపిణీ, వారి ఉత్పత్తుల ప్రదర్శన
స్వయం ఉపాధి శిక్షణా సంస్థ విద్యార్థులకు యోగ్యతా పత్రాల పంపిణీ
ముఖ్యఅతిథి: కళ్యాణ్ ముఖర్జీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంధ్రాబ్యాంక్.

సంక్రాంతి పండుగ విశిష్టత గురించి జరిగిన
వ్యాస రచన పోటీ విజేతలకు బహుమతుల ప్రదానం

రండి! ఈ ఉత్సవాలలో భాగస్వాములు కండి. మేము చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రోత్సహించండి.

త్రిపురనేని కృష్ణప్రసాద్,
మేనేజింగ్ ట్రస్టీ.

ట్రస్టీలు:
పి.వి. ఆనందం
దగ్గుబాటి సురేష్
దీపా వెంకట్
ఎం. రాజయ్య
ఎం.ఆర్.కె. ప్రసాద్
చలసాని రమేష్
మాగంటి రాజేంద్ర ప్రసాద్
అట్లూరి అశోక్
నాగారెడ్డి హరికుమార్ రెడ్డి

స్వర్ణభారత్ సేవా కార్యక్రమాలు :
స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం | రైతు శిక్షణా కేంద్రం | మహిళా శిక్షణా కేంద్రం | కంప్యూటర్ శిక్షణ | ఉచిత ప్రాథమిక వైద్యశాల | ఉచిత దంతవైద్యశాల | ఉచిత పశువైద్యశాల | గ్రామోదయ సంచార వైద్యశాల | ప్రతిభకు పురస్కారం | ప్రేమమందిరం (కళ్యాణ మండపం)

HARSHA 9849188889

Registered : RN 1156 / 57 No. PLG / NL / 9 - 8 / 06

నెల్లూరులో పెట్రేగుతున్న 'ఇసుక' మాఫియా!

బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అధికారులు, డబ్బు మీద యావతో ఇసుక మాఫియా అవతారమెత్తుతున్నారు. వీరికి రాజకీయ నాయకులు సహకరిస్తుండడంతో వట్టవగ్గాలు లేకుండా పోయాయి. జిల్లా పరిషత్ ఆఫీసులో 18తేది ఇసుక రీచ్‌లకు నిర్వహించిన టెండర్లలో అధికారులు, రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్ల నిజ స్వరూపం బట్టబయలైంది.

నెల్లూరులో ఈ మధ్యన ఇసుకకు ఎక్కడలేని గిరాకి పెరిగింది. బంగారం వలె ప్రియమై పోతున్నది. నిర్మాణ కార్యకలాపాలు రోజు రోజుకూ రెట్టింపు కావడం, ఎక్కడంటే అక్కడ ఇసుక ఎత్తకుండా ఆంక్షలు విధిస్తుండడంతో ఇసుక రేట్లు భారీగా పెరుగుతున్నాయి. దానితో ఇసుక టెండర్స్‌లో అన్నిరకాల వారూ వేలు పెడ్తున్నారు. సులభంగా కోట్లు సంపాదించి పెట్టే మార్గంగా ఎంచుకొంటున్నారు. దాన్నొక మాఫియా వ్యాపకంగా మారుస్తున్నారు.

నెల్లూరులో ఈ మధ్యన ఇసుకకు ఎక్కడలేని గిరాకి పెరిగింది. ఇసుక టెండర్లలో అన్నిరకాల వారూ వేలు పెడుతున్నారు. దీన్నో మాఫియా వ్యాపకంగా మారుస్తున్నారు.

జడ్పీ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న పలువురు వుద్యోగులు ఇసుక కాంట్రాక్టర్లుగా మారిపోయారిప్పుడు. గత అక్టోబర్‌లో నిర్వహించిన 20 ఇసుక రీచ్‌ల వేలం పాటల్లో కూడా ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు పాల్గొని బినామీ పేర్లతో టెండర్లు వేశారు. ఈ వేలం పాటల్లో పాల్గొంటున్న అధికారులకు అధికార పార్టీ నాయకుల ఆశీస్సులు లభించడంతో పోటీకి వచ్చిన ఇతర కాంట్రాక్టర్లను బెదిరించడం, డబ్బులిచ్చి పోటీ నుంచి తప్పించడం వంటి పనులకు పాల్పడుతున్నారు. పై రెండు పద్ధతులకు లొంగని వారిపై దాడులకు సైతం దిగుతున్నారు. ఈ నెల 18తేది నిర్వహించిన ఇసుక రీచ్‌ల వేలం పాటల్లో పాల్గొనేందుకు వచ్చిన ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది, కాంట్రాక్టర్ల మధ్య రాజీ కుదరక గొడవలకు దిగారు. జిల్లాలో ఏ ఇసుక రీచ్‌కు వేలం పాటలు నిర్వహిస్తారో, వాటికి టెండర్ ధరావత్తు ఎంత ధరాఖాస్తులో ముందుగానే ఇంజినీరింగ్ సిబ్బంది తెలుసుకుంటున్నారు. ఈ విషయం ఇతరులకు తెలియకుండా ఇసుక రీచ్‌లను దక్కించుకోవాలన్న పట్టుదలతో రాజకీయ నాయకులను ఆశ్రయించి బయట కాంట్రాక్టర్లను వేలం పాటల్లో పాల్గొనకుండా వారిపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. వీరి నుంచి రాజకీయ నాయకులకు భారీ ఎత్తున ముడుపులు అందుతుండడంతో తమ పలుకుబడి ఉపయోగిస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు.

పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో బోర్ మెకానిక్‌లుగా విధులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు ఇసుక కాంట్రాక్టర్ల అవతారమెత్తి కోట్లకు పడగలెత్తారు. వీరు ఏనాడు కూడా తమ విధులకు హాజరు కారు. బయట వ్యక్తులను వీరి స్థానాల్లో నియమించి, కాంట్రాక్టు పనులలో బిజీగా వుంటున్నారు. బోర్‌మెకానిక్‌లుగా పనిచేస్తున్న వీరు విధులకు ఎగనామం పెట్టి కాంట్రాక్టు పనులు చేసుకుంటున్న సంగతి జడ్పీ అధికారులకు తెలిసినా, ఎటువంటి చర్యలూ తీసుకోరు. ఇందుకు కారణం వీరి వెనుక రాజకీయ నాయకులు వుండడమేనంటున్నారు.

18తేది వేలం నిర్వహించిన ఇసుక రీచ్‌లలో 30 రీచ్‌లకు కలిపి 85 లక్షలు ఆదాయం వస్తే ఒక్క పొట్టేపాళెం రీచ్‌కు 78 లక్షల రూపాయల ఆదాయం వచ్చింది. పొట్టేపాళెం రీచ్‌కు 40 లక్షలు పాటగా అధికారులు నిర్ణయించారు. ఈ రీచ్ నుంచి అధికంగా ఇసుక రవాణా జరిగి కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుండడంతో 78 లక్షలకు వేలం పాట పాడారు. రాజకీయవాదుల ప్రమేయం, అధికారుల కుమ్మక్కు లేకుంటే, ఈ వేలం కోట్లలోకి ఎగబాకి వుండేది. అంతా సర్దుబాటు చేసుకుని, లక్షలకు సరిపెట్టారు.



నెల్లూరు జడ్పీ ఆఫీసు ముందు గొడవ పడుతున్న ఇసుక కాంట్రాక్టర్లు ప్రసాద్ నాయుడు, దువ్వూరు వెంకటసుబ్బయ్య, సంక్రాంతి కళ్యాణ్.

సిటీ కేబుల్ సూపర్ తంబోల

రెండో వారం

జమీన్‌రైతు, సిటీ కేబుల్ (ఎసిఎన్‌టివి ఛానల్) సంయుక్త ఆధ్వర్యంలో 28.01.07 తేది మధ్యాహ్నం 1 గంటకు సూపర్ తంబోల గేమ్ ప్రసారమౌతుంది!




పుల్ హౌస్‌కు బహుమతి
కలర్ టివి
మూడు 'రో'లకు మూడు
సెల్‌ఫోన్‌లు



ఈ గేమ్‌లో పాల్గొనడం చాలా సులభం. జమీన్‌రైతు వారపత్రికతో పాటుగా లభించే గేమ్ కూపన్ సేకరించండి. అందులో రెండు టిక్కెట్లుంటాయి. ప్రతి టిక్కెట్‌పైన సీరియల్ నంబరు, గేమ్ ఆడవలసిన తేది వుంటాయి. ఈ కూపన్‌లోని రెండు టిక్కెట్లతో ఇద్దరు పాల్గొనవచ్చు. లేదా ఒకరే రెండు టిక్కెట్లనూ వాడుకోవచ్చు. టివి ఛానల్‌లో యాంకర్ ప్రకటించే నంబర్లను మీ దగ్గరున్న టిక్కెట్‌లోని నంబర్లతో పోల్చుకోవాలి. ఆమె చెప్పిన నంబరు మీ టిక్కెట్‌లో వుంటే - పేనాతో గుర్తు పెట్టండి! ఇట్లా గుర్తు పెట్టిన నంబర్లు ఒక వరుసకు సరిపోతే - ఒక 'రో' పూర్తి అయినట్లు లెక్క; మొత్తం మూడు వరుసలలోని నంబర్లకు సరిపోతే, పుల్ హౌస్ గెల్చుకున్నట్లు లెక్క. 'రో' లేదా పుల్ హౌస్ పూర్తి కాగానే 2332399 నంబరుకు ఫోన్ చేసి, మీ టిక్కెట్ నంబరు చెప్పాలి. ఎవరు ముందుగా ఫోన్ చేస్తే వారికే బహుమతి. 'రో' లేదా పుల్ హౌస్ పూర్తికాక మునుపే ఫోన్ చేస్తే - కంప్యూటర్‌లో ఆ విషయం తెలిసిపోతుంది. తప్పుడు సమాచారం ఇచ్చిన టిక్కెట్లు బహుమతికి అనర్హమౌతాయి. అందువల్ల ఆ పొరపాటు చేయవద్దు. తతిమా వివరాలు టిక్కెట్ వెనుకవైపు వున్నాయి.

జమీన్‌రైతు వార పత్రికలో మాత్రమే టిక్కెట్లు లభిస్తాయి.

ప్రారంభోత్సవ ఆహ్వానం



అనుమాలశెట్టి లక్ష్మణరావు కళ్యాణ మండపం

పోలీస్ ఆఫీస్ రోడ్డు (కస్తూరిబా కళాక్షేత్రం ప్రక్కన), దర్గామిట్ట, నెల్లూరు - 3. ఫోన్: 98481 70837

తేది 24.1.2007 బుధవారం రాత్రి గం.11.41 నుండి 1.51 లోపు

ముఖ్య అతిథులు

శ్రీ ఆనం వివేకానందరెడ్డి
ఎమ్మెల్యే, నెల్లూరు

శ్రీమతి పులిమి శైలజారెడ్డి
మేయర్, నెల్లూరు కార్పొరేషన్

శ్రీ కె.లక్ష్మీరెడ్డి, IPS
జిల్లా ఎస్పీ, నెల్లూరు

శ్రీమతి ఎన్.భానుశ్రీ
స్త్రీ, శిశుసంక్షేమ శాఖ రీజనల్ డైరక్టర్

తేది 25.1.2007 గురువారం ఉదయం 7.30 గంటలకు శ్రీ సీతారాము కళ్యాణం
ఉదయం 9.30 గంటలకు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతం

అతిథులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు
ఇదే మా హృదయ పూర్వక ఆహ్వానం



అనుమాల శెట్టి లక్ష్మణరావు

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.